ప్రజాశక్తి ఆదివారం అనుబంధం



ఆగస్ట్ 24, 2008

మానవుడి మాయాజాలం
కృత్రిమ ద్వీపాలు

కథా నిలయం
శ్రీకాకుళం

(2008 ఆగస్టు 24
నుంచి- 2008
ఆగస్టు30 వరకు)

హ్యాపీబర్త్‌డే

డి. నవ్యశ్రీ
5సం॥, ఆగస్టు-24
నాగమణి-నర్సింహారావు
రాయగూడెం-ఖమ్మం

బి. రాజేశ్వరి
ఆగస్టు-25
ఇందిరకుమారి-రామకృష్ణ
పాణ్యం-కర్నూలు

లక్ష్మీచరణ్
ఆగస్టు-24
కృష్ణకుమారి-భాస్కరరావు
అనకాపల్లి-విశాఖ

స్వీటీ(ప్రణిత)
7సం॥, ఆగస్టు-2001
రేవతి-సిద్ధు
తిరువూరు-కృష్ణా

చింటు(నిషాంత్)
8సం॥, ఆగస్టు-2000
వేదకుమారి-రాజేంద్రప్రసాద్
కంభంపాడు-కృష్ణా

విజయఖ్యాతి
8సం॥, ఆగస్టు-25
గౌరి-శ్రీనివాస్
అల్లిపురం-విశాఖ

రేహదా
1సం॥, ఆగస్టు-24
నూర్జహాన్-షేక్ఇస్మాయిల్
అంబర్‌పేట్-హైదరాబాద్

గణేష్(బంగారం)
2సం॥, ఆగస్టు-24
నవత-నాగరాజు
కరీంనగర్

భీమగాని సత్య
1సం॥, ఆగస్టు-25
వీణ- మహేష్‌గౌడ్
గట్టుప్పల, నల్గొండ.



మేధోసంపత్తితోనే పురోగతి

మన అతిథి

పేరు : బి. బాలభాస్కర్

తల్లిదండ్రులు : చిన్నమ్మ, మాలకొండయ్య

పుట్టిన ఊరు : కావలి, నెల్లూరు జిల్లా

పుట్టిన తేది : 01, జూలై 1963

చదువు : ఐఎఫ్ఎస్

హోదా : కస్టమ్స్ అప్రైజింగ్ ఆఫీసర్, విశాఖపట్నం (1992-1993), కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా 1993-2004 (ఈజిప్టు, సౌది అరేబియా), డిప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (2004-05), రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్-2005 నుంచి

అభిరుచులు : పుస్తక పఠనం, బాడ్మింటన్, నాటకాలు, సంఘసేవ, రచనలు

రచనలు : ఇండియా-సౌదీ అరేబియా వ్యాపార సంబంధాలు, ఇండియా - పాలస్తీనా వ్యాపార సంబంధాలు

నచ్చిన పుస్తకం : కరేన్ ఆమ్‌స్ట్రాంగ్ రాసిన 'ఎ హిస్టరీ ఆఫ్ గాడ్'

ప్రేమించే వ్యక్తి : అమ్మ 'చిన్నమ్మ'

గుర్తింపు : ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్-సభ్యులు

పర్యటించిన దేశాలు : ఈజిప్ట్, యునైటెడ్ ఆఫ్ అరబ్ ఎమిరేట్స్, ఇజ్రాయిల్, సిరియా, జోర్డాన్, పాలస్తీనా, సౌదీ అరేబియా, థాయ్‌లాండ్, చైనా

ప్రపంచంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై ప్రయోజకులు కావాలి. ఆరోజే అన్ని సమస్యలకు అర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. క్రమశిక్షణ, పట్టుదల, సత్ప్రవర్తన కలిగిఉన్న వ్యక్తి సాధించలేనిదంటూ ప్రపంచంలో ఏమీ లేదు. ఒక వ్యక్తి గాని కుటుంబం గాని, జాతి గాని, దేశం గానీ మేధోసంపత్తిని సాధించనిదే నిజమైన పురోగతి సాధించలేము. ప్రపంచంలో అనేక దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పటికినీ కొన్ని అంశాల్లో వెనుకంజ వేయడానికి గల కారణం మేధస్సు లేకపోవడమే. ప్రతి వ్యక్తి అర్థవంతమైన ఉన్నత విద్యను అభ్యసించి మేధస్సు సాధించినపుడే నిజమైన పరిష్కారం లభిస్తుంది

బాలభాస్కర్

ఈ సంచికలో....

టపా	...	2
సీరియల్	...	8
సినిమా	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...

మంచిపుస్తకం ...6

ప్రపంచ గతిని మార్చిన నిజమైన హీరో



చూద్దామా ... 4

ఓర్చా

లాహిరి... లాహిరి	...	20
విజ్ఞాన వీచిక	...	22
మనసా... తెలుసా	...	23
కొత్త పుస్తకాలు	...	24

కథ 18

వీధి దీపం

కళ్లకు కట్టాయి

వ్యవసాయ విద్యా నిపుణుడు అరిబండి ఆశయాలు బాగున్నాయి. సైరాబాను కథనం బాగుంది. అంగారకునిపై నీటి వనరులు బాగున్నాయి. "సూట్‌కేస్ కారు" తమాషాగా ఉంది. జాతీయ ఉద్యానవనం విశేషాలు కళ్ళకు కట్టినట్లున్నాయి. ముదురు బొమ్మల ముస్తాబు బాగుంది. చిన్నారి చిత్రకారులు కూడా పెద్దల వలె చక్కగా బొమ్మలేస్తున్నారు. తోటకూర పకోడి కమ్మగా వుంటుంది. సంగీతం అందరి ఆస్తి అనడం బాగుంది.

వాస్తు రామచంద్ర, రాంజీనగర్, నెల్లూరు.

పుస్తక పరిచయం బావుంది

లాకౌట్ కథ కార్మికుల జీవితాలను కళ్ళకు కట్టింది. పారిశ్రామిక రంగంలో ఫ్యాక్టరీల లాకౌట్‌లన్నీ యాజమాన్యాలకే ఉపయోగపడుతున్నాయి. కార్మికుల జీవితాలన్నీ ఛిద్రం అవుతున్నాయి. అవన్నీ కళ్లకు కట్టినట్లు కథలో తెలియజేశారు. మన భాష పుస్తక పరిచయం బాగుంది. భావాలకు ఊపిరి భాష, సాహిత్యం. ఇవి మన సమాజానికి చాలా అవసరం. మన భాషను మనం ప్రేమించాలి, అభిమానించాలి.

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ.

డాలర్ బేబీస్ ఆసక్తిదాయకం

10.8.08 నాటి స్నేహ సంచికలో అట్టమీది కథగా అందించిన బిలియన్ డాలర్ బేబీస్ ఆసక్తిదాయకంగా ఉంది. లాకౌట్ కథ బావుంది. విజ్ఞానవీచిక ద్వారా అంగారకుని మీద నీరు, పోషక లవణాల ఆధారాలున్నట్టు కనుగొనడం సైన్స్ సాధించిన తాజా విజయమనిపించింది. సూట్‌కేస్‌లో కారు ఉదంతం సంభ్రమాశ్చర్యానికి గురి చేసింది. చూద్దామాలో కాజిరంగ ప్రకృతి సౌందర్యం ఆహ్లాదపరిచింది. మనభాష గురించి ఇంకా బాగా తెలుసుకోవాలనే వారికి చంద్రశేఖర రెడ్డి గారి పుస్తకం ఎంతగానో దోహదం చేస్తుంది. ముదురు ఫోజులలో మూగ జీవాల స్టిల్స్ బావున్నాయి. సలహాలు శీర్షిక ద్వారా అపూర్వమైన న్యాయసలహాలు, ఉచితంగానే అందుతుండడం అభినందనీయం. సమాజంలో వస్తున్న నూతన మార్పులలో మంచి చెడులను అధ్యయనం చేసి, సమాజాభివృద్ధికి దోహదపడే ధోరణులను స్వీకరించాలని అభివ్యక్తీకరిస్తున్న అరిబండి ప్రసాదరావుగారికి మా కృతజ్ఞతలు.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలిసిపురం జంక్షన్, శ్రీకాకుళం.

సూట్‌కేసులో కారు చూసి ఆశ్చర్యపోయాం

ఆగస్టు 10 నాటి ఆదివారం అనుబంధంలో వన్యప్రాణులు ప్రకృతి సౌందర్యం గురించి తెలియజేశారు. అంతేకాకుండా మరిచిపోలేని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాం. ఈ వారం కథ లాకౌట్ చాలా బాగుంది. సరిదే నాగేశ్వరరావుగార్కి కృతజ్ఞతలు. సూట్‌కేస్‌లో కారు చాలా ఆశ్చర్యకరంగా ఉంది. నిజంగా ఇలాంటి విచిత్రమైన వస్తువులు తయారు చేయడం చాలా గ్రేట్. ఇంకా మరిన్ని తాజా విశేషాలు స్నేహ అభిమానులకు పంపగలరు.

కడియాల ఊహ, పి.ఎస్.ఆర్.పురం, గజపతినగరం.

చక్కటి సందేశం

ఆగస్టు 10 నాటి ఆదివారం అనుబంధంలో మనఅతిథి అరిబండి ప్రసాదరావు వ్యవసాయరంగానికి సంబంధించి చాలా చక్కటి సందేశం ఇచ్చారు. ఆరోగ్యంలో ఆధునిక వైద్యం ఉండగా .. పిల్లలు లేరన్న దిగులేల అంటూ డాక్టర్ పద్మజా దివాకర్‌గారు కొన్ని విజ్ఞాన విధానాలను మాకు తెలియజేశారు. ఓమంచి పుస్తకంలో భాష గురించి చక్కటి విశ్లేషణ

అందించారు. సర్వసాధారణంగా జరుగుతున్న చిన్న చిన్న తప్పులను చాలా చక్కగా ఎత్తి చూపుతూ మన భాష గురించి విపులంగా తెలియజేశారు. మన భాష పుస్తక రచయిత డి.చంద్రశేఖర రెడ్డిగారికి నా నమస్సులు. ప్రతివారం మాకోసం మంచి మంచి పుస్తక సమీక్షలను అందిస్తున్న తెరకు కూడా నా నమస్సులు. అట్టమీది కథలో బిలియన్ డాలర్ బేబీస్ అంటూ నిజంగా అమెరికా ప్రతిరూపాన్ని మాకు చూపారు. ఇంతటి దుర్మార్గపు దేశం అమెరికా అని నాకు బాగా అర్థమైంది. దేశదేశాలను కొల్లగొట్టుకు తినటం తోపాటు మంచి, మానవత్వం కోల్పోయిన దేశం అని నిర్ధారణ అయింది. చూద్దామాలో ప్రచురిస్తున్న ప్రదేశాలన్నీ చాలా బాగుంటున్నాయి. మంచి విజ్ఞానాన్ని, వినోదాన్ని కూడా అందిస్తున్నాయి. వారం వారం బాలనేస్తాలు పిల్లలను అలరిస్తోంది.

కర్రా వరప్రసాద్, యలమర్రు కంద్రిక.



వీరి వీరి గుమ్మడి పండు
వీరి పేరేమి?

ఈ ఫొటో ఓ ప్రముఖ నటిది. జవాబు తెలియాలంటే 21వ పేజీ చూడండి.

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.300/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	+	డివిజన్-2	+	డివిజన్-3	=	ఇవన్నీ
రూ.130/-		రూ.170/-		రూ.210/-		రూ.300/-కే

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.300/- కే

ఇవన్నీ!

పూర్తి డబ్బు వాపస్

మీ డబ్బుకి 100% గ్యారంటీ. ఈ కోర్సు మీకు 100% సంతృప్తిని ఇస్తుంది. మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే. ఈ కోర్సు పుస్తకాలని బరబరా చింపేసి, ఆ ముక్కల్ని 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. ఇది మీ డబ్బుకి మేమిచ్చే గ్యారంటీ! మీరీ కోర్సులో చేరినందువల్ల లాభమేతప్ప ఎటువంటి నష్టమూలేదు. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్సులు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ

(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)	3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)	4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది. - కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

ఈ కూపన్ పూర్తి చేసి పంపండి

STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No.8569, New No. 203(F), Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు + గిఫ్ట్ పుస్తకాలు కేవలం రూ.300/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

4639

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

ఓర్చా

మధ్యప్రదేశ్‌లో ఝాన్సీకి 20 కిలోమీటర్ల దూరంలో బేత్వానదీ తీరాన నిర్మించిన పట్టణం ఓర్చా. ఇది చిన్న ఊరే కానీ, ఒకనాటి ఛత్రపాల్ రాజ్యానికి రాజధాని. బుందేలా వంశీయుడు రాజ్‌బీర్ సింగ్‌దేవ్ ఈ పట్టణం నిర్మించి దీనికి 'జహంగీర్' అని నామకరణం చేశాడు. జహంగీర్‌తో ఈయనకున్న ఆత్మీయతకు చిహ్నంగా ఇలా పేరు పెట్టాడని చెపుతారు. తరువాత రోజుల్లో ఇదే ఓర్చాగా మారిపోయింది. అసలు అక్కడ ఏమేం కట్టడాలున్నాయో... వాటి ప్రాముఖ్యత ఏంటో... ఈ వారం తెలుసుకుందాం.

'ఓర్చా' ఆలయం

బేత్వా నది

ఇక్కడి రాజమహల్ 17వ శతాబ్దంలో కట్టబడింది. ఇది మూడంతస్థుల భవనంతో చూడ ముచ్చటగా ఉంటుంది. ప్రస్తుతం ఇది పురాతత్వ శాఖవారి ఆధీనంలో ఉంది. ఈ భవనంలో గుర్రపు శాలలు, ఒంటెల నివాసాలూ, మందుగుండు సామాగ్రి నిల్వ చేసే గదులూ, రాజ నర్తకిల గృహ సముదాయం ఉన్నాయి. వీటన్నింటిని దాటి ముందుకు వెళ్తే అంతఃపురం. దీని ప్రత్యేకత ఏంటంటే దీనికి ఒక్క కిటికీ కూడా లేదు. కానీ గాలి, వెలుతురు మాత్రం చాలా బాగా వస్తుంది. దానికోసం గోడ పైభాగాన రంధ్రాలు ఉంటాయి. దీనికే దస్తగిరి అని పేరు. ఈ గోడల మీద దశావతారం, కృష్ణలీలలు మొదలైన పురాణగాథలను అందమైన రంగులతో రమణీయంగా చిత్రించారు. దాదాపు 300 సంవత్సరాలైనా ఇవి ఏ మాత్రం చెక్కు చెదరలేదు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోవలసినది ఒక ఏనుగు అవయవాలను స్త్రీ బొమ్మలతో చిత్రీకరించారు. ఇది ఆనాటి చిత్రకారుల ప్రతిభకొక ఉదాహరణ.

ప్రధాన కట్టడాలు

ఈ కోటలో రెండు దేవాలయాలు ఉన్నాయి. చుట్టూ కట్టడాలతో వున్న రామ మందిరం వాటిలో ఒకటి. ఈ మందిరంలో నల్ల రాతితో చేసిన సీతారామలక్ష్మణుల విగ్రహాలు నాలుగు అంతస్థుల పీఠంపై అమర్చబడి







బేత్వా నది



జహంగీర్ మహల్

ఉంటాయి. ఈ గుడి మొత్తం వెండి, బంగారంతో మెరిసిపోతూ ఉంటుంది. మరొకటి ఉత్తరాది శిల్పాలు చెక్కివున్న ఆలయం. ఈ రామాలయానికో కథ ఉంది. అదేమిటంటే ఈ మందిరాన్ని తాత్కాలికంగా ఇక్కడ నిర్మించారని, తర్వాత కాలంలో దీన్ని మరో చోటికి మార్చాలని ప్రయత్నిస్తే సాధ్యం కాలేదని ఇక్కడి ప్రజలు చెపుతారు. ఈ మందిరం నిత్య పూజలతో పుణ్యక్షేత్రంగా మారింది. ఈ దేవాలయంలో బంగారు ఆభరణాలు ఎక్కువగా ఉండడంతో ఎల్లప్పుడూ ఈ ప్రాంతానికి కాపలా ఉంటుంది. మరో విషయం ఏమంటే ఈ గుడిలో అర్చనలు ఉదయం, సాయంత్రం మాత్రమే జరుగుతాయి. మిగతా సమయంలో గుడి తలుపులకు తాళం వేసి ఉంటుంది. రామాలయం ముందు చతుర్ముఖ మహదేవ్, విఘేశ్వరుడు, నంది, కాళి మొదలైన విగ్రహాలు నల్లరాతితోనూ, పాలరాతితోనూ చెక్కబడి చూపరులను ఇట్టే ఆకర్షిస్తాయి. ఇక రాధాకృష్ణుల మందిరం కూడా చాలా అకర్షణీయంగా ఉంటుంది.

ఇక్కడికి కొద్ది దూరంలో బేత్వానది ఉంది. ఈనది వర్షాకాలంలో సుడులు తిరుగుతూ ప్రవహిస్తుంది. ఈ నదీ తీరాన రాజవంశీయుల సమాధులున్నాయి. దీనికి అవతలి గట్టున దట్టమైన అరణ్యం, దానిలో చక్కని పిక్నిక్ ప్రదేశం కూడా ఉంది.

ఈ అడవిలోనే ఆనాటి చక్రవర్తుల కోసం అన్ని సదుపాయాలతో అతిథి గృహం ఉంది. దీని పేరు జహంగీర్ మహల్. ప్రతి సంవత్సరం మొఘల్ చక్రవర్తి జహంగీర్ ఓర్చాకు వచ్చినపుడు ఈ మహల్‌లో మూడురోజులు ఉండేవారట. జహంగీర్ తన తండ్రిని ఎదిరించినపుడు ఓర్చాలో తలదాచుకున్నాడని చెపుతారు.

ఇక్కడ రెండు ఉద్యానవనాలు ఉన్నాయి. ఒకటి మధుకర్‌షా అనే సన్యాసి నిర్మించిన ఫూల్‌బాగ్. పక్కనే ఉన్న మరో ఉద్యానవనాన్ని ఓర్చా పాలకుడైన ఝూఝూసింగ్ సోదరుడైన హర్దౌల్ నిర్మించాడని చెపుతారు.
కొద్ది దూరంలో పాడుబడిన స్థితిలో రాయ్‌ప్రవీణ్ మహలుంది. ఈ మహల్‌లో కవయిత్రి గాయకురాలైన రాయ్‌ప్రవీణ్ రాజనర్తకి నివశించేది.

❄



బేత్వా నది

శైలి

ప్రపంచ గతిని మార్చిన నిజమైన హీరో

> కొన్ని ఆశయాలకోసం అదీ సంక్షోభకాలంలో ప్రజలు ఇచ్ఛికంగానే ప్రాణాలు వదులుతారు. అయితే ఆ ఆశయాలు ప్రజా అవసరాలకు ప్రతిబింబాలు. జాతీయ ప్రయోజనాలకు అనుగుణ్యాలు. బిడ్డల భవిష్యత్‌కు ఆశాజ్యోతులు. అటువంటి ఆశయాలకోసమే ప్రజలు పోరాడతారు. ప్రాణాలర్పిస్తారు. అన్యాయాల్నయినా అనుభవిస్తారు. అదే ప్రజానిశ్చయం' అని స్టాలిన్ వక్కాణిస్తాడు. "మాకు సంబంధించినంత వరకు వ్యక్తులంగాదు నిర్ణయాలు చేసేది. ఇతరులతో సంప్రదించకుండా చేసిన వ్యక్తిగత నిర్ణయాల్లో ఎక్కువభాగం పొరపాటు నిర్ణయాలు అని చెబుతుంది. అన్ని రంగాల్లో శాస్త్రం, పరిశ్రమ వ్యవసాయం, ప్రపంచ వ్యవహారాలు అన్నింటా ఉత్తమ మేధావులైన వారు, కేంద్ర కమిటీ నిర్ణయాలు తీసుకున్నందున సోవియట్ యూనియన్ జయప్రదంగా పురోగమిస్తుందని"

యుద్ధం చాలా భయంకరమైనది.

20వ శతాబ్దం ప్రథమార్థంలోనే రెండు ప్రపంచ యుద్ధాలు వచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం (1939-44)లో నరహంతక హిట్లర్ దేశదేశాలను అవలీలగా ఆక్రమించగల ఆ కిరాతక నాజీ సైన్యాలను మట్టికరిపించేందుకు సోషలిస్టు సోవియట్ యూనియన్ చాలా పెద్ద మూల్యాన్నే చెల్లించాల్సి వచ్చింది. ఆ యుద్ధంలో సోవియట్ ఎర్రసైనికులు, ప్రజలు షుమారు రెండు కోట్ల మంది చనిపోయారు. దీంతో పోల్చదగిన ఉదాహరణ చరిత్రలో లేదు.

ఆ బలిదానం పునాదులపైనే అనేక వలసదేశాలు సామ్రాజ్యవాదం నుండి విముక్తి కావడం, అలాగే ఆదేశ సోషలిస్టు ప్రణాళికా కృషి నడిపించడం చరిత్రలో కాదనలేని సత్యం.

మరి అలాంటి చారిత్రక వాస్తవ పరిస్థితుల్లో ఆదేశానికి నేతృత్వం వహించిన స్టాలిన్ గురించి దగ్గరగా తెలుసుకోవాలనే ఆసక్తి చాలా మందికి వుంటుంది. అందునా రాజకీయరంగంలో కృషి చేసే వారికి తప్పనిసరి.

ప్రపంచ గతిని మార్చిన ఆ మహానేత కూడా సాధారణ మనిషే కాని ఓ అసాధారణ వ్యక్తిగా, నిజమైన ప్రపంచ హీరోగా ఎలా మారాడు? ఎలాంటి అనూహ్య భయానక పరిణామాలకు సైతం చలించక దృఢ చిత్తుడై దీక్షాదక్షతలతో ఎలా వ్యవహరించగలిగాడు? అంతటి అనుపమాన మహోన్నత మానవత్వం ఆయనలో ఎలా నిక్షిప్తమై ఉన్నది? అందుకే అంతటి అద్భుత ధైర్య సాహసాలు ప్రదర్శించగలిగాడా? ఆ విధమైన విశ్వమానవాళి ప్రజా పక్షపాతి కాగలిగాడా? అసలు రహస్యం ఏమిటి? ఆయన స్వభావం ఎట్టిది? ఇలాంటి సందేహాలన్నింటిని ఓ చిరు పుస్తకం ద్వారా నివృత్తి చేసుకోవడానికి వీలవుతుంది. అదే అన్నా లూయి స్ట్రాంగ్ రచించిన 'స్టాలిన్ యుగం'.

ప్రపంచ వైరుధ్యాల్లో మౌలిక వైరుధ్యం పెట్టుబడిదారీ దోపిడీ వర్గానికి సోషలిస్టు శ్రామిక వర్గానికి ఉంటుంది. మరి సోషలిస్టు వర్గ ప్రయోజనానికి నాయకత్వం వహించిన స్టాలిన్‌ని దోపిడీ శక్తులు చూస్తూ ఊరుకుంటాయా? నిరంతరం దుమ్మెత్తి పోస్తూనే ఉంటాయి. ఆయన చనిపోయి అర్థ శతాబ్ది కావస్తున్నా స్టాలిన్‌ను ఓ నియంతగా ఆయన అంతం చేసిన హిట్లర్‌తో పోల్చి పచారం చేస్తూనే ఉంటాయి. ఈ దుష్ప్రచారానికి కారణం స్టాలిన్ ప్రపంచ శ్రామిక జనావళికి చెందిన గొప్ప రాజకీయ నీతిజ్ఞుడు కావడమే.

'నాయకులు వస్తారు పోతారు. నిలిచేది ప్రజలు. వారే మృత్యుంజయులు'- సోవియట్ శ్రామిక వర్గంతో ఆయన పలికిన నమ్రతవాక్కులు.

'విశాలంగా లేని మైదానాన్ని
నీరు లేని ఓల్గా నదిని
స్టాలిన్ లేని రష్యాను
ఊహించగలమా?'

1953లో ఫిబ్రవరిలో స్టాలిన్ మరణించినప్పుడు ప్రజానీకం నుండి అప్రయత్నంగా వచ్చిన మాటలివి. రష్యా ప్రజల జీవితమంతటిలో స్టాలిన్ స్థానాన్ని సంపాయించుకున్నాడు. ముప్ఫై ఏళ్ళుగా రష్యా సాధించిన స్టాలిన్‌కు అద్భుత పురోగతికి సారథి స్టాలిన్.

"మీ అబ్బాయి యాకోవ్‌ని గురించి ఎంతో కాలంగా తెలుసుకోవాలని అనుకుంటున్నాను" రచయిత. స్టాలిన్ వెంటనే సమాధానం చెప్పలేదు. మరో వంద అడుగులు ముందుకెళ్ళిన తర్వాత నెమ్మదిగా చెప్పాడు.

'యాకోవ్ బ్రతికి బయట పడటం సాధ్యపడదు. వాళ్లు (నాజీలు) ఆ హంతకులు వాడిని కాల్చివేస్తారు. మనకు తెలిసినదాన్ని బట్టి వాడిని మిగతా ఖైదీల నుండి వేరు చేసి ఉంచుతున్నారు. దేశానికి ద్రోహం చేయమని బోధిస్తున్నారు. అంటూ ఓ నిముషం ఆగి గట్టిగా అన్నారు. "లేదు. యాకోవ్ తన దేశానికి ద్రోహం చేయడు, చావునే కోరుకుంటాడు."

పుత్ర ప్రేమను మించిన దేశభక్తికి నిదర్శనం. ఇది స్విస్ దౌత్య కార్యాలయం ద్వారా స్టాలిన్‌కు కబురు పంపారు. స్టాలిన్ గ్రాండ్‌లో పట్టుబడిన తమ సేనాధిపతి పౌలస్‌ని విడుదల చేస్తే స్టాలిన్ కొడుకును విడిచి పెడతామన్నది ఆ కబురు.

పౌలస్ ఒక కమాండరు. యాకోవ్ ఒక సైనికుడు మాత్రమే. తన కొడుకు కోసం ఒక నాజీ కమాండరుని విడిచి పెట్టడమా? అసంభవం అని ఆ ప్రతిపాదనను స్టాలిన్ నిరాకరించాడు.

ఇలాంటి స్టాలిన్‌నే కృశ్చవ్ వంటి వారు ఆ తర్వాత నరహంతకునిగా చిత్రీకరించారు. ఇప్పటికీ చాలా మంది ఆ ప్రచారాలనే నమ్మి మాట్లాడుతుంటారు.

"కొన్ని వేలమంది, తెలంగాణా వీరయోధుల్ని పొట్టన పెట్టుకున్న నెహ్రూను శాంతి కాముకుడని కొనియాడడానికి కృశ్చేవ్ నాయకత్వానికి ఏ ఆటంకం కలగలేదు. కృశ్చేవ్ బుల్గానిన్‌లు దేశంలో వుండగానే సంయుక్త మహారాష్ట్ర కోసం ఆందోళన చేస్తున్న జనాన్ని వంద మందికి పైగా బొంబాయి నగరవీధుల్లో పిట్టలను పేల్చినట్టు పేల్చేసినా ఆ కసాయితనం వారికి ఝుంఝుమారుతంగానే తోచింది. పశ్చిమ బెంగాల్‌లో వేయిమంది కమ్యూనిస్టులను ఖూనీ చేయించి 20 వేల మందిని ఇళ్ల నుంచి, పొలాల

నుంచి తరిమి వేయించి లక్షమందిపై వారెంట్లు జారీచేసి, అర్ధఫాసిస్టు పద్ధతిలో ఎన్నికలు జరిపినా, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం అభ్యుదయగామిగా సోవియట్ నాయకులచే అందలమెక్కించబడింది. ప్రపంచ ఫాసిస్టు వ్యతిరేక యుద్ధ విజయానికి రథ సారథ్యం వహించిన మహనీయుడుగా కొరియా యుద్ధాన్ని పరిమితుల్లోనే పెట్టగలిగిన శాంతిప్రియుడిగా నెహ్రూచే సైతం భాష్పాంజలి పొందిన స్టాలిన్ రివిజనిస్టులచే పరమ దుర్మార్గుడిగా చిత్రీకరించబడ్డాడు" అని ప్రఖ్యాత మార్క్సిస్టు నేత, మోటూరు హనుమంతరావు తన ఉపోద్ఘాతంలో వివరించారు. పుస్తక అనువాదకులు కూడా ఆయనే. ఆయన ఉపోద్ఘాతం ఈ పుస్తకానికి అదనపు ఆకర్షణ.

"స్టాలిన్ తప్పు చేసినా ఆత్మ విమర్శ చేసుకోగల సమర్థుడు. ఉదాహరణకు చైనా విప్లవ పథాన్ని గూర్చి ఆయనొక తప్పు సలహా ఇచ్చాడు. చైనా విప్లవం విజయం పొందిన అనంతరం ఆయన తనది తప్పు సలహా అని అంగీకరించాడు. 1939లో 18వ పార్టీ మహాసభకు ఇచ్చిన నివేదికలో పార్టీని శుద్ధి చేసే సందర్భంలో కూడా తాను కొన్ని తప్పులు చేసినట్టు ఆయన అంగీకరించాడు" అని మోటూరు పేర్కొన్నారు.

అంటే ఒక నిజమైన మార్క్సిస్టు నేతకు వుండవలసిన లక్షణాలు స్టాలిన్ గరిష్టస్థాయిలో వున్నట్టు విదితమవుతుంది. లెనిన్ మరణానంతరం 30 ఏళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమం అక్కడ ఒకే మాట మీద ఒకే బాటన నడవడానికి కారణం. మార్క్సిజం లెనినిజాన్ని అమలు పరచడంలో స్టాలిన్ చూపిన శక్తియుక్తులు సామర్థ్యమే అని స్పష్టమౌతుంది.

పార్టీ అంటే కేవలం వాగ్వివాద సమితి కాదని పేర్కొంటూనే స్వేచ్ఛకు, భద్రతకు మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు భద్రతకే స్టాలిన్ ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ క్రమంలో కొన్ని తీవ్రమైన తప్పులు జరిగినా వాటి నేపథ్యం చూడకుండా స్టాలిన్‌ను నరరూపరాక్షసుడుగా చిత్రించడం మహాపరాధమని ఈ ఉపోద్ఘాతం చాటి చెబుతుంది. అదే నిజమైతే స్టాలిన్ పేరు తో అన్ని లక్షల మంది ప్రాణాలర్పిస్తారా?

కొన్ని ఆశయాలకోసం అదీ సంక్షోభకాలంలో ప్రజలు ఐచ్ఛికంగానే ప్రాణాలు వదులుతారు. అయితే ఆ ఆశయాలు ప్రజా అవసరాలకు ప్రతిబింబాలు. జాతీయ ప్రయోజనాలకు అనుగుణ్యాలు. బిడ్డల భవిష్యత్‌కు ఆశాజ్యోతులు. అటువంటి ఆశయాలకోసమే ప్రజలు పోరాడతారు. ప్రాణాలర్పిస్తారు. అన్యాయాల్నయినా అనుభవిస్తారు. అదే ప్రజానిశ్చయం' అని స్టాలిన్ వక్కాణిస్తాడు.

"మాకు సంబంధించినంత వరకు వ్యక్తులంగాదు నిర్ణయాలు చేసేది. ఇతరులతో సంప్రదించకుండా చేసిన వ్యక్తిగత నిర్ణయాల్లో ఎక్కువభాగం పొరపాటు నిర్ణయాలు అని చెబుతుంది. అన్ని రంగాల్లో శాస్త్రం, పరిశ్రమ వ్యవసాయం, ప్రపంచ వ్యవహారాలు అన్నింటా ఉత్తమ మేధావులైన వారు, కేంద్ర కమిటీ నిర్ణయాలు తీసుకున్నందున సోవియట్ యూనియన్ జయప్రదంగా పురోగమిస్తుందని"

సోవియట్ పురోగతి ప్రణాళికాయుత కృషిలో ప్రజలు చూపే శ్రద్ధ, చొరవలో మమేకమై వున్నది.

ఈ కృషిని ఫెన్ పెరోవ్ ఇలా అభివర్ణిస్తాడు "జీవితం కోసం ప్రజలు జరిపే పోరాటమే అన్నింటికీ మించిన మహత్తరం. సోవియట్ ప్రజానీకం నీవర్ నది ప్రవాహానికి ఆనకట్ట గట్టి ఆ కల్లోల జలాల్ని మానవసేవకు మరల్చింది. మంచుతో కప్పబడి అగమ్యంగా వుండే యూరల్స్ ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా మార్చింది. దూరాన ఎక్కడో వున్న కుడ్‌బాస్ అరణ్యప్రాంతాన్ని అదుపులోకి తెచ్చింది. దేశాన్ని పునర్నిర్మించడంతో పాటు కార్మికవర్గమే పునర్నిర్మాణం చెందింది".

ఒక సోషలిస్టు వ్యవస్థలోని శ్రామిక వర్గానికి ఇంతకంటే ఏం కావాలి? పోయింది తిరిగి పొందడానికి మునుముందుకు పోవడానికి కావాల్సిన సోషలిస్టు వర్గచైతన్యం స్టాలిన్ ఆచరణాత్మక కృషి ద్వారా లభించిందనేది యదార్థం.

స్టాలిన్ యుగం
అన్నా లూయీ స్ట్రాంగ్
తృతీయ ముద్రణ పొందిన 146 పేజీల
ఈ గ్రంథం వెల రు40/-
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌజ్ అన్ని బ్రాంచీలు.

నవ్వుల్-పువ్వుల్

బోరా

పేషెంట్: సిస్టర్! డాక్టర్ గారు ఎంత సేపట్లో వస్తారు?

సిస్టర్: ఆయన గుండె చెకింగ్ చేయించుకోవడానికని సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌కు వెళ్ళారు! అక్కడ పరిస్థితి ఎలా వుందో పాపం!!



నవ్వుల్-పువ్వుల్

గుండ్రం

టీచర్: గోపి! భూమి గుండ్రంగా తిరుగుతూ వుందని మనం నమ్మాలంటే ఏమి చేయాలి?

గోపి: మనమంతా 'వప్పుల కుప్ప వయ్యారి భామ' అంటూ గిరగిర తిరగాలి టీచర్!

సీరియల్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

అమెరికన్ డేగ

జరిగినకథ:

అందరూ మంచి మిత్రులే. అంతా ఒక కుటుంబంలా బతికాం. స్వేచ్ఛకోసం పోరాడామే తప్ప ఎవరికీ హానితలపెట్టలేదు. చిరికాహువా తెగ ఒక జింకలాంటిది. చంపి, ఏ భాగానికాభాగం తింటాం. కానీ, అన్నీ కలిస్తే ఒకటే శరీరం. ఇప్పుడు మీతో కలిసి ప్రయాణిస్తాం. మీరిచ్చిన నీళ్లు తాగుతాం. ఇక పర్వతాలలో తల దాచుకోం. లొంగిపోయిన వాడికి ప్రాణభయముండదు. మా కష్టసుఖాలకు మీదే బాధ్యత. ఇంతవరకూ మేం మీకు అబద్ధాలు చెప్పలేదు. మీరు కూడా మాకు అబద్ధాలు చెప్పలేదు. ఇద్దరం కలిసి నిజాయితీగా జీవితం కొనసాగిద్దాం. ఇప్పుడు మీరు ఫోర్ట్ బోవీ వైపుకు కదులుతున్నారు కదా. ఇవి నా మాటలుగా అక్కడ వాళ్లకు చెప్పండి.

(67వ భాగం)

చిరికాహువాలందరూ వెంట వస్తున్నారనే నమ్మకంతో క్రూక్ హడావిడిగా ఫోర్ట్ బోవీ చేరుకుని లొంగుబాటు షరతుల గురించి వాషింగ్టన్‌కు టెలిగ్రాఫ్ సందేశం పంపించాడు. కానీ ప్రభుత్వం అతడి సూచనలను తిరస్కరించింది. "రెండేళ్ల తర్వాత రిజర్వేషన్‌కు పంపిస్తామని వాగ్దానం చెయ్యటం మీ పరిధిలోకి రాదు". క్రూక్ కు వ్యతిరేకంగా పనిచేస్తున్న లాబీల వ్యూహం ఫలించింది. ఈ అవమానంతో కుంగిపోతున్న జనరల్‌కు మరో వార్త అశనిపాతంలా తాకింది. దారి మధ్యలో మిగతావాళ్ల నుండి విడిపడి, జెరోనిమో, నైషేలు మెక్సికో వైపు పారిపోయారు! ఒక టూసన్ వ్యాపారస్తుడు వాళ్లను విస్కీ మత్తులో ముంచి, అరిజోనాకు వెళితే, అక్కడి ప్రజలు వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారని భయపెట్టిన ఫలితమిది. జేసన్ బెట్‌నిట్జ్ ప్రకారం "ప్రాణభయంతో నైషె గాలిలో కాల్పులు జరిపాడు. యుద్ధం ప్రారంభమైందనుకుని జెరోనిమో, మరో ముప్ఫై మందిని వెంట తీసుకుని పరుగు లంకించుకున్నాడు". మత్తులో ఏంచేస్తున్నామో తెలియలేదు. మమ్మల్ని చంపేస్తారన్న భయమే మాతో పరుగు పెట్టించింది" అంటూ ఆ సంఘటనను గుర్తు చేసుకున్నాడు జెరోనిమో. జెరోనిమోకు పారిపోయే అవకాశం కల్పించినందుకు క్రూక్ ను తీవ్రంగా అభిశంసించింది వార్ డిపార్ట్‌మెంట్. "ఒక సీనియర్ అధికారి ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తాడని ఊహించలేదు. "వాళ్ల షరతులను అంగీకరించే అధికారం మీ కెవరిచ్చారు? ఇండియన్ల పట్ల ఎందుకంత ప్రేమ?"

క్రూక్ తక్షణమే రాజీనామా చేశాడు. అతడి స్థానంలో ప్రమోషన్ కోసం ఏమైనా చేయటానికి సిద్ధంగా ఉన్న బ్రిగేడియర్ జనరల్ నెల్సన్ మైల్స్ (బేర్‌కోట్) ను నియమించారు.

ఏప్రిల్ 12, 1886 నాడు బేర్‌కోట్ అధికారం స్వీకరించాడు. వార్ డిపార్ట్ మెంట్ నుండి పూర్తి మద్దతు లభించడంతో, వెంటనే ఐదువేల మంది సైనికులను రంగంలోకి దించాడు (వీళ్ల సంఖ్య అక్కడున్న సైన్యంలో మూడో వంతు). ఐదువందల మంది అపాచీ, గూఢచారులూ, మరికొన్ని వేల మంది పారా మిలిటరీ (సివిలియన్) సిబ్బంది కూడా అతనికి సహకరించారు. ఇదిగాక, మెరుపు దాడులు చేసే అశ్వికదళం ఫ్లాష్ ద్వారా సంకేతాలందించే హీలియోగ్రాఫ్ విధానం కూడా (ఇది చాలా ఖరీదైనది) ఏర్పాటు చేసుకున్నాడు (ఈ హీలియోగ్రాఫ్ ద్వారా అరిజోనా, మెక్సికో దళాల మధ్య సమాచార వ్యవస్థ ఏర్పడింది). ఇదంతా జెరోనిమో, అతని ఇరవై నాలుగు మంది అనుచరులు కోసం! మెక్సికన్ సైన్యం కూడా 1886 లో అనేక నెలలపాటు వాళ్లకోసం గాలిస్తూనే ఉంది.

చివరికి బిగ్ నోజ్ కెప్టెన్ (లెఫ్టినెంట్ చార్ల్స్ గేట్‌వుడ్) మరో ఇద్దరు అపాచీ గూఢచారులు, సిమెరా మేద్రే లోయలో తలదాచుకున్న జెరోనిమో, నైషెల ఆచూకీ తెలుసుకోగలిగారు. బిగ్ నోజ్ కెప్టెన్‌ను చూడగానే జెరోనిమో తుపాకీ కిందపడేసి, అగంతుకుల ఆరోగ్యం వాకబు చేసి, కరచాలనం చేశాడు. ఆ తర్వాత, యునైటెడ్ స్టేట్స్‌లో పరిస్థితి గురించి అడిగాడు. ముఖ్యంగా చిరికాహువాల గురించి ప్రశ్నించాడు. సరెండరయిన వాళ్లందర్నీ ఫ్లోరిడా పంపించారని చెప్పాడు కెప్టెన్. జనరల్ మైల్స్‌కు లొంగిపోతే, తను కూడా మిత్రులతో చేరవచ్చన్నాడు.

బేర్‌కోట్ మైల్స్ ఎలాంటి వాడో తెలుసుకోవాలని జెరోనిమో కోరిక. అతని స్వరం కర్కశంగా ఉంటుందా? స్నేహం ధ్వనిస్తుందా? కళ్లల్లోకి చూస్తూ మాట్లాడతాడా? నేలకేసి చూస్తూ ఆజ్ఞాపిస్తాడా? మరికాసేపటికి గేట్ వుడ్‌నో సలహా అడిగాడు.

"కాసేపు, మీరు తెల్లవాళ్లు కాదు. అపాచీలేననుకోండి. జరిగిందంతా తెలుసుగా. మా పరిస్థితిలో వుంటే మీరేం చేసేవాళ్లు?"

"జనరల్ మైల్స్ మాటలు నమ్మి, అతను చెప్పినట్టే నడుచుకొంటాను" అన్నాడు గేట్‌వుడ్.

అలా, చివరిసారి జెరొనిమో లొంగిపోయాడు. వార్తా పత్రికల్లో (అతని గురించి జరిగిన) విష ప్రచారాన్ని (నరరూప రాక్షసుడు, రక్త పిపాసి వగైరా) నమ్మిన అమెరికన్ ప్రెసిడెంట్ గ్రోవర్ క్లీవ్‌లాండ్ అతడికి మరణ శిక్ష సిఫారసు చేశాడు. కానీ, విజ్ఞులైన సలహా మండలి సభ్యులు జెరొనిమోనూ, అతని అనుచరులనూ ఫ్లోరిడాలోని ఫోర్ట్ మేసన్‌కు తరలించమన్నారు. కానీ, ఫోర్ట్ వద్ద పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. అక్కడి వేడి, తేమ వాతావరణం తట్టుకోలేక చిరికాహువాలు రోగాలతో మరణిస్తున్నారు (అధికారిక లెక్కల ప్రకారమే కనీసం వందమంది క్షయ, విష జ్వరాలతో మరణించారు). యువకులనూ, పిల్లలనూ ప్రభుత్వం కార్లైల్ (పెన్సిల్వేనియా)లోని ఇండియన్ స్కూల్‌కు తరలించింది. మరో యాభైమంది పిల్లలు స్కూల్లో ప్రాణాలొదిలారు.

అమెరికన్లకు 'శత్రువైన' చిరికాహువాలు మాత్రమే కాదు, క్రూక్ దళాలలో చేరిన మిత్రపక్షం అపాచీ గూఢచారులను కూడా ఫ్లోరిడాకే తరలించింది ప్రభుత్వం.

గేట్‌వుడ్‌కు సహాయం చేసిన గూఢచారులు మార్టైన్, కయిటాలకు వాగ్దానం చేసినట్టుగా కంచరగాడిదలను ఇవ్వలేదు అధికారులు. పైగా వాళ్లను అరెస్టుచేసి ఫ్లోరిడాకు పంపారు. చాటో కూడా అక్కడికే చేరుకున్నాడు(అతని భూమి, పశువుల మందల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది). అతని పిల్లల్ని కార్లైల్ స్కూల్లో చేర్పించారు. గానీ, త్వరలోనే వాళ్లక్కడ మరణించారు. తెగ ఈ భూతలం మీద అంతరించక తప్పని పరిస్థితి ఏర్పడింది. యుద్ధంలో మరణించగా మిగిలిన వాళ్లు జైళ్లలో ప్రాణాలొదిలారు.

అరావైపా తెగకు చెందిన ఎస్కిమింజిల్ తరం కూడా వీళ్లతోపాటే ముగిసింది. జిలా రాంచ్‌లో స్థిరపడి, ఆర్థిక స్వావలంబన సాధించుకున్న ఈ యోధుణ్ణి కూడా అరెస్టు చేసింది ప్రభుత్వం. అభియోగం : "అతడికి అపాచీ కిడ్ అనబడే ఒక బందిపోటుతో సంబంధాలున్నాయి". విచారణ తర్వాత, అతణ్ణీ, మిగతా అరావైపాలనూ చిరికాహువాలతో కలిసి బతకమని ఫ్లోరిడాకు పంపారు. ఆ తర్వాత అందర్నీ అలబమాలోని మౌంట్ కెర్నన్ బరాక్స్‌కు తరలించారు.

సహృదయులైన కొందరు తెల్లవాళ్లు-జార్జ్ క్రూక్, జాన్ క్లమ్, హ్యూస్కాట్ వగైరా సహాయం లభించకపోతే అపాచీలు మరింత త్వరగా అంతరించేవారు. (మొబైల్ రివర్ రిజర్వేషన్‌లో జ్వరాల తీవ్రత అంత ఎక్కువగా ఉంది!). బేర్ కోట్ మైల్స్, వార్ డిపార్ట్‌మెంట్‌ల నిరసనల మధ్య ఎస్కిమింజిన్, ఇతర అరవైపాలను సాన్ క్లారోస్‌కు బదలాయించారు. అరిజోనా ప్రజలు, జెరొనిమోకు చెందిన చిరికాహువాలను మాత్రం రాష్ట్రంలోకి అనుమతించలేదు. ఈ విషయం తెలిసిన కియోవాలు, కొమాంచీలు (తమ) పాత శత్రువులకు తమ రిజర్వేషన్‌లోనే చోటు కల్పించారు. 1884లో జెరొనిమో, మిగిలిన అనుచరులను ఫోర్ట్‌సిల్‌కు తీసుకొచ్చాడు. యుద్ధఖైదీగా, 1909 లో అతడు మరణించిన తర్వాత అపాచీ సెమెటరీలోనే సమాధి చేశారు. ఆ తర్వాత, కొద్దిరోజులకే, అతని అస్థికలను రహస్యంగా, నైరుతి దిశలో వున్న మగోలాన్‌కో, చిరికాహువాలలో లేదా మెక్సికోలోని సియెరామేడ్రెకో తీసికెళ్లారని ఒక గాథ ప్రచారంలో ఉంది. ఏది ఏమైనా, చరిత్రకు తెలిసిన చివరి అపాచీ ఛీఫ్ జెరొనిమో.

❋ ❋ ❋

ప్రేత నాట్యం- డాన్స్ ఆఫ్ ది ఘోస్ట్స్

దారిలో ఏదైనా పోగొట్టుకుంటే, మళ్లీ వెనక్కెళ్లి వెతుక్కుంటామా లేదా! ఇప్పుడు ఇండియన్లూ అదే పని చేస్తున్నారు. మీరు వాగ్దానం చేసినవే చేసి చూపమని అడుగుతున్నాం. మమ్మల్ని అడవి జంతువుల్లాగా చూస్తున్నారెందుకు? అలా చేస్తే, మాకు మీ పట్ల మంచి అభిప్రాయం ఏర్పడుతుందా? ఈ దేశానికింత చెడ్డ పేరు రావటానికి కారణం మీరా మేమా? ఆలోచించుకోండి. ఒకప్పుడిది చాలా మంచిదేశమని లోకానికి తెలుసు. మళ్లీ దీనికి మంచి పేరు రావాలి. ఇంత అపఖ్యాతికి కారణం ఎవరు? అని అప్పుడప్పుడూ సందేహం వస్తుంటుంది.

టటాంకా యోటాంకా(సిట్టింగ్ బుల్)

ఈ లోకంలో అత్యంత ప్రియమైనది నా జన్మభూమి. మీరు మా భూమి లాక్కుని సంపన్నులవుతున్నారు. ఇండియన్ల భూమి ఇండియన్లకే చెందాలి.

వైట్ థండర్

ఎక్కడ ఉన్నా, ఇండియన్లందరూ నాట్యం చెయ్యాలి. నాట్యం వాళ్ల జీవితంలో భాగం. వసంత కాలంలో "గ్రేట్ స్పిరిట్" వాళ్ల కోసం వస్తుంది. తనతోపాటు అన్ని రకాల వేట జంతువులనూ వెంట తెస్తుంది. మరణించిన పూర్వీకులందరూ తిరిగి మన మధ్యకు వస్తారు. అందరికీ నవ యవ్వనం వస్తుంది. అంధులకు చూపు వస్తుంది. ఆనందంతో వినోద క్రీడల్లో యువకులతో పోటీ పడతారు. 'గ్రేట్ స్పిరిట్' ఈ నేల మీద అవతరించిన క్షణాన, ఇండియన్లు తెల్లవాళ్లనుండి దూరంగా పర్వత సానువుల్లోకి ప్రయాణం ప్రారంభిస్తారు. అప్పుడు వాళ్లకెవరి బాధలూ ఉండవు. ఇండియన్లు శిఖరాలకు చేరుకున్న తర్వాత జలప్రళయం లోకాన్ని ముంచెత్తుతుంది. నేలమీదున్న వాళ్లంతా నామరూపాలు లేకుండా సముద్ర గర్భంలో కలిసిపోతారు. అప్పుడు, నీటి ఉధృతి తగ్గిన తర్వాత ఈ విశాలమైన భూమికి ఇండియన్లు మాత్రమే ఏకైక వారసులు. అప్పుడు కాళ్లున్న వాళ్లంతా నాట్యం చేయాల్సిందేనని ఆదేశిస్తారు మాంత్రికులు. ఈ ఆదేశాలు పాటించని వాళ్లు ఒక అడుగు మాత్రమే ఎత్తున్న వామనరూపులుగా మారతారు. కొందరు ఎండిన మోడులవుతారు. వాళ్లతో మనమూ చలి కాచుకుంటాం.

బేర్ కోట్

వొవొకా - పైయూట్ ప్రవక్త

1876 -77 యుద్ధాల తర్వాత, లొంగిపోయేనాటికే టెటాన్ సియోల పౌడర్ రివర్ కంట్రీ, బ్లాక్ హిల్స్ అమెరికన్ల ఆధీనంలోకి వచ్చేశాయి. సహజంగానే ప్రభుత్వం పశ్చిమాన వున్న గ్రేట్ సియో రిజర్వేషన్ సరిహద్దును 104 నుండి 103 మెరిడియన్ (ధృవరేఖ) కు మార్చాలని నిశ్చయించింది. దీనివల్ల బ్లాక్‌హిల్స్ పక్కనున్న మరో ఐదుమైళ్ల భూభాగం (షెయెనీ రివర్ చీలిన అత్యంత సారవంతమైన నేలయింది) కలిసివస్తుంది. 1877లో, సియోలను నెబ్రాస్కా నుండి తరిమేసింది. అప్పుడు వాళ్లకు మిగిలింది 35,000 మైళ్ల దకోటా భూభాగం మాత్రమే. ఇది ఎందుకూ పనికిరాని చవిటినేల అని సర్వేయర్లెప్పుడో నిర్ధారించారు. (సరిహద్దులు గీచిన అధికారుల అభిప్రాయమూ ఇదే).

కొందరు రాంచర్లు, టెటాన్‌లను ఇండియన్ టెరిటరీకి తరలించాలని ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచారు. మరి కొందరు వాళ్లను మిస్సోరి రివర్ వద్దే వాళ్లకు ఆవాసాలు కల్పించాలన్నారు. రెడ్‌క్లౌడ్ స్పాటెడ్ టెయిల్‌ల తీవ్ర నిరసనల తర్వాత ప్రభుత్వం రాజీకి వచ్చింది. ఓగ్లాలందరూ (రెడ్‌క్లౌడ్ తెగ) పైన్ రిడ్జ్ వద్దనున్న వాజీ అహన్హాన్ రిజర్వేషన్‌లో వుండాలని ఇరుపక్షాలూ అంగీకరించాయి. ఇక్కడ, అనేక ఉపతెగలకు చెందిన ఓగ్లాలాలు వైట్‌రివర్ పొడవునా శాశ్వత నివాసాలు ఏర్పరచుకున్నారు. ఎల్లో మెడిసిన్, పోర్కుపైన్ టెయిల్, వూండెడ్‌నీ, వగైరాలు ఇక్కడి ముఖ్య ఆవాస కేంద్రాలు. పైన్ రిడ్జికి తూర్పున స్పాటెడ్ టెయిల్ అతని బ్రూల్ తెగలవాళ్లూ లిటిల్ వైట్ రివర్ సమీపంలో స్థిరపడ్డారు. వాళ్ల ఏజెన్సీ పేరు రోజ్‌బడ్. మిగిలిన సియోలకు మరోనాలుగు ఏజెన్సీలు - లోవర్ బ్రూల్, క్రోక్రీక్, షెయినీ రివర్, స్టాండింగ్ రాక్ - ఏర్పాటు చేశారు. సుమారు ఒక శతాబ్దం పాటు ఏజెన్సీలపైనే వున్నాయి. కానీ, 35,000 వేల చదరపు మైళ్ల గ్రేట్ సియోరిజర్వేషన్ లో అత్యంత భాగం మాత్రం ఎప్పుడో తెల్లవాళ్ల వశమైంది.

ఇంకా వుంది....

బాధ పడ్డా...

గతంలో అగ్ర హీరోలందరి సరసనా నటించి కొంతకాలం తెలుగు తెరను ఏలిన కథానాయిక మీనా. అటుపై పరభాషా చిత్రాలవైపు మొగ్గు చూపి తాజాగా సీరియల్స్‌లో నటిస్తోంది. రజనీకాంత్ కీలక పాత్ర పోషించిన 'కథానాయకుడు'లో జగపతిబాబు సరసన హీరోయిన్‌గా నటించి తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. ఈ సినిమాకు సంబంధించిన పబ్లిసిటీలో, టైటిల్స్‌లో తనకిచ్చిన మర్యాదతో అప్‌సెట్ అయ్యానని మీనా వాపోయింది. కథానాయికగా చేసిన తన పేరు సినిమా టైటిల్స్‌లో నయనతార పేరు తర్వాత వచ్చిందనీ, తన ప్రస్తావన లేకుండా ప్రోమోలు డిజైన్ చేశారన్న బాధను వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా మీనాతో సాగించిన సంభాషణలు....

'కథానాయకుడు' పబ్లిసిటీలో మిమ్మల్ని సరిగ్గా ప్రాజెక్ట్ చేయలేదన్న వార్తలొస్తున్నాయి?

ఎందుకిలా జరిగిందో నాకర్థం కావడం లేదు. కథానాయికగా నటించిన నా పేరు సినిమా టైటిల్స్‌లో నయనతార పేరు తర్వాత వేశారు. సినిమా ప్రోమోలలో నేనెక్కడా కనబడను. పాత్ర అంగీకరించినప్పుడే ఒకటికి రెండుసార్లు ఇలాంటి వాటిపై క్లారిఫై చేసుకుంటాను. సినిమాకు దర్శకుడే కెప్టెన్. ఆయనే బాస్. అందుకే చిత్ర దర్శకుడు పి.వాసుగారికి ఫోన్ చేసి ఎందుకిలా జరిగిందో అడిగాను. ఇంతకంటే ఈ విషయాన్ని ఎక్కువగా పట్టించుకోదలచుకోలేదు.

చిత్రం ఎంత పెద్దదైనా.... అందులో నటించాల్సిన అవసరం నాకు లేదు. పెద్ద బ్యానర్ అయినా సరే... క్రేజీ కాంబినేషన్ అయినా సరే. ప్రస్తుతం సినిమాల్లో నటించాలన్న ఉద్దేశమే లేదు. కాకపోతే డైరెక్టర్ వచ్చి 'మీరు మాతృకలో చేసిన క్యారెక్టరే మళ్ళీ చేయాలి' అని అడిగారు. ఓ ఫ్యామిలీ పాటను అదనంగా చేర్చనున్నట్లు కూడా చెప్పారు. 'మీకు ఎలాంటి సంశయమూ వద్దు. అన్నీ నేనే చూసుకుంటాను' అని భరోసా ఇచ్చారు. మాతృకలో నేను హీరోయిన్ కాబట్టి ఆ పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉన్నదో తెలిసినదాన్ని కాబట్టి నటించడానికి ఒప్పుకున్నాను.

మాతృక 'కథపరయంబల్'లో నయనతార క్యారెక్టరే లేదు కదా! 'కథానాయకుడు'లో నటించడానికి అంగీకరించినప్పుడే ఆమె (నయనతార) పాత్ర ఉందని మీకు తెలుసా?

స్క్రీన్‌పై మరో హీరోయిన్‌తో కలిసి నటించడం నాకు కొత్తేమీ కాదు. అలాగే నటీనటులు గెస్ట్ రోల్స్‌లో కనిపించడం సాధారణమే. అందుకే సరే అన్నాను. చాలామందితో కలిసి నటించినా 'కుచేలన్' అనుభవం గతంలో ఎదుర్కోలేదు. సంతకం పెట్టకముందు ఏయే విషయాల్లో నాకు హామీ ఇచ్చారో, వాటిని పక్కన పెట్టారు. ముందిచ్చిన మాటలన్నీ మాటలకే పరిమితమయ్యాయి. దీంతో చాలా బాధపడ్డా.

పబ్లిసిటీలో భాగంగా రజనీకాంత్, నయనతారలకు ఇచ్చిన ప్రాధ్యానత మీకు ఇవ్వలేదనేగా...

ఏం జరిగిందనేది పక్కన పెడితే... . జరిగిన సంఘటనలు షాక్‌కు గురి చేశాయి.

మాతృకను రీమేక్ చేసిన విధానం నచ్చలేదా?

ఇలాంటి సినిమా రీమేక్ చేసేటప్పుడు ముఖ్యంగా సూపర్‌స్టార్ రజనీకాంత్ ఇమేజ్‌ను, ఆయన అభిమానుల్ని దృష్టిలో పెట్టుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయనకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ఇమేజ్‌కు అనుగుణంగా కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సివుంటుంది. ఈక్రమంలోనే వెళ్ళారు. దాన్ని ఎవరూ తప్పు పట్టలేరు. అలాగే మాతృక క్లైమాక్స్‌లో ప్రేక్షకులు కంట తడి పెడతారు. అదే ఫీలింగ్ కథానాయకుడు, కుచేలన్ (తమిళ వెర్షన్)లో కలిగింది. మలయాళ చిత్రాలను తెలుగు, తమిళ సినిమాలతో పోల్చకూడదు. ఎందుకంటే మలయాళ చిత్రాలు పూర్తి భిన్నంగా ఉంటాయి. పాత్రలను ప్రజెంట్ చేసే తీరు కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. మలయాళ ప్రేక్షకులు ఎలాంటి ముందస్తు అంచనాలు లేకుండా సినిమాలను చూస్తారు. బాగుంటే ఆదరిస్తారు. కాకపోతే రజనీకాంత్‌పై భారీ అంచనాలుంటాయి. 'కథానాయకుడు' షూటింగ్ మొదటిరోజు రజనీకాంత్ చెప్పిన మాటలు ఇప్పటికీ నాకు గుర్తున్నాయి. 'ఇది రజనీ తరహా చిత్రం కాదు' అని ఆనాడే ఆయన కచ్చితంగా చెప్పుకుంటూ వచ్చారు. కానీ మీడియా ఆయనకిచ్చిన పబ్లిసిటీ చిత్రానికి హైప్ తీసుకొచ్చింది.

మాతృకలా విజయాన్ని అందుకోలేకపోయింది ఎందుకు?

సినిమా బాగా ఆడడంలేదని ఎవరు చెప్పారు? నాకు తెలిసి బాగా నడుస్తోంది. అన్ని చోట్లా మంచి కలెక్షన్స్ వస్తున్నాయి. కాకపోతే రజనీకాంత్ స్టైయిల్లో రూపొందిన చిత్రం మాత్రం కాదు. ఆయనది గెస్ట్ రోల్ మాత్రమే. కథంతా జగపతిబాబుపై సాగుతుంది.

జగపతిబాబు కన్నా మీరే అందంగా ఉన్నారని ప్రేక్షకులు అంటున్నారు...

అది కథలో భాగం. అందం నేపథ్యంలో ఓ సీన్ ఉంది. 'అమ్మా... నువ్వు చాలా అందంగా ఉన్నావ్. నల్లగా, ఎప్పుడూ జిడ్డుగా ఉండే నాన్నను ఎలా పెళ్ళి చేసుకున్నావ్. అసలీ మనిషిని ఎలా ప్రేమించి పెళ్ళి చేసుకున్నావమ్మా!' అని ప్రశ్నిస్తారు. అప్పుడు మా ప్రేమ గురించి చెబుతాను. తెలుగు, తమిళ భాషల్లో ఈ సన్నివేశాన్ని చిత్రీకరించారు. చివరికి సినిమాలో లేదు. ఎడిట్ చేసేశారు. ఇదే సీన్ గనుక సినిమాలో ఉండివుంటే మీరీ ప్రశ్న అడిగేవారే కాదు.

❋

మొగలాయి ఫిష్ ఫ్రై

కావలసిన పదార్థాలు

చేప ముక్కలు- ఇరవై, అల్లం- చిన్న ముక్క, వెల్లుల్లి- రెండు గర్బాలు, లవంగాలు- నాలుగు, యాలకులు- నాలుగు దాసిన చెక్కలు- రెండు, నూనె- 100 గ్రాములు కారం- రెండు స్పూన్లు, ధనియాలు- మూడు స్పూన్లు ఉప్పు- రుచికి సరిపడా, పసుపు- చిటికెడు కొత్తిమీర- ఒక కట్ట

తయారు చేసే విధానం

ఉప్పు, కారం, పసుపు తప్ప మిగిలినవన్నీ నూరుకోవాలి. నూరుకున్న మసాలాలన్నీ శుభ్రం చేసుకున్న చేపలకు పట్టించాలి. ఒక గంట సేపు అలా ఉంచేయాలి. అప్పుడు బాగా నానుతుంది. ఒక పెనం మీద నూనె పోసి రెండు మూడు చేప ముక్కలు వేసి కాల్చుకోవాలి. పైన బాగా వేగి లోపల మెత్తగా ఉండి చాలా రుచిగా ఉంటుంది.

కాశ్మీర్ రొయ్యల కూర

కావలసిన పదార్థాలు

రొయ్యలు- ఒక కిలో, వెల్లుల్లి - 8 రెబ్బలు కరివేపాకు- 10 రెబ్బలు, ఎండుమిర్చి- ఎనిమిది తాలింపు దినుసులు- ఒక స్పూను, ఉల్లిపాయలు- రెండు గోంగూర- ఒక కిలో, నూనె- 100 గ్రాములు కారం- రెండు స్పూన్లు, ఉప్పు- రుచికి సరిపడా

తయారు చేసే విధానం

రొయ్యలు వొలిచి శుభ్రం చేసి పెట్టుకోవాలి. గోంగూరను శుభ్రం చేసుకొని ఆకులు కోసుకోవాలి. అందులో కారం, ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి కొంచెం నీళ్ళు పోసి ఉడికించాలి. గోంగూర మెత్తగా మగ్గాక దించి నీళ్ళు వొంపేసి మెదిపి ఉప్పు వేసుకోవాలి. ఒక కళాయిలో నూనె పోసి బాగా కాగాక తాలింపు గింజలు, వెల్లుల్లి, ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత రొయ్యలు వేసి అవి కూడా బాగా వేగాక గోంగూర వేసి బాగా కలిపి దింపుకోవాలి.



బోన్‌లెస్ చిల్లీ చికెన్ (చైనీస్)

కావలసిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్- 350 గ్రా., ఎగ్- 1, కార్న్‌ఫ్లోర్- 1/2 కప్పు, అల్లం పేస్టు- 1/2 చెంచా, వెల్లుల్లి పేస్ట్- 1/2 చెంచా, ఉల్లి ముక్కలు- 2 కప్పులు, పచ్చిమిర్చి ముక్కలు- 3 చెంచాలు, సోయాసాస్- 1 1/2 చెంచా, వెనిగార్- 3 చెంచాలు, కొత్తిమీర- సరిపడ

తయారు చేసే విధానం

ముందుగా బౌల్‌లో చికెన్ ముక్కలు వేసి వాటికి అల్లం, వెల్లుల్లి పేస్ట్, కార్న్‌ఫ్లోర్, ఎగ్ జత చేయాలి. కొంచెం నీళ్లు పోసి బాగా కలిపి మిశ్రమం అంతా ముక్కలకు పట్టేలా చూడాలి. ప్యాన్‌లో నూనె పోసి కాగిన తర్వాత చికెన్ ముక్కలు వేసి సన్నటి మంట మీద ఉడికించాలి. తరువాత మంట పెంచి ఎర్రగా వేయించి తీయాలి. కడాయిలో మూడు చెంచాల ఆయిల్ వేసి దాంట్లో ఉల్లి ముక్కలు వేసి దోరగా వేపాలి. తరువాత పచ్చిమిర్చి వేసి వేపాలి. చివరగా, ఉప్పు సోయా సాస్, వెనిగార్, వేపిన చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి ప్లేట్లలో పెట్టి పైన కొత్తిమీర, ఉల్లిముక్కలు చల్లి వేడిగా వడ్డించాలి.

కాకరకాయ చిప్స్

కావలసిన పదార్థాలు

కాకరకాయలు-1/4 కిలో, పసుపు-1/2 చెంచా, ఉప్పు-తగినంత, పెరుగు/మజ్జిగ-ఒక చిన్నకప్పుడు, నూనె-200 గ్రాములు, కొత్తిమీర- సన్నగా తరిగినది కొంచెం, కారం- 1 చెంచాడు

తయారు చేసే విధానం

ముందుగా కాకరకాయలను శుభ్రంగా కడిగి చిప్స్‌లా సన్నగా గుండ్రంగా తరుక్కోవాలి. తరిగిన ముక్కలకు కొంచెం పసుపు రాసి, పెరుగు కాని మజ్జిగ గాని పోసి ముక్కలు మునిగే వరకు నీళ్ళు పోసి స్టౌ మీద వుంచాలి. ఒకటి రెండు సార్లు నీళ్ళు తెర్లాక, ముక్కలు మరీ మెత్త బడకుండా చూచుకొని స్టౌ మీద నుండి దింపెయ్యాలి. వెంటనే నీళ్ళు పోయేలా వడకట్టి చల్లారాక ముక్కల్లో నీళ్ళు కూడా పిండేయాలి.

స్టౌ మీద బాండీ పెట్టి నూనె పోసి బాగా కాగనివ్వాలి. అప్పుడు కాకరకాయ ముక్కలను చిప్స్‌లా బాగా వేయించుకోవాలి. అన్ని ముక్కలు వేయించుకొని ఒక ప్లేట్‌లో టిష్యు పేపర్ వుంచి దాని మీద నూనెలో నుంచి తీసిన ముక్కలు వెయ్యాలి. నూనెను పేపర్ లాగేస్తుంది. వేగిన కాకరకాయ చిప్స్‌కు తగినంత ఉప్పు, కారం కలుపుకొని చల్లారాక డబ్బాలో గాని, సీసాల్లో గాని భద్రపరిస్తే వడియాల్లా చాలా కాలం నిల్వ వుంటాయి. ఎంతో రుచిగా, ఆరోగ్యకరంగా కూడా వుంటాయి.

యాపిల్ గీద్దామా!



చిన్నారులూ... చూశారుగా! యాపిల్ ఎలా ఉంది? చూస్తుంటేనే నోరూరుతోంది కదా. ఈ యాపిల్‌ని చూసి కింద వున్న గళ్లలో అచ్చంగా అలాగే చకచకా వేయాలి.

బాలనేస్తాలు

సున్నాలెన్ని?

నేస్తాలూ ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని సున్నాలున్నాయో లెక్కపెట్టి చెప్పండి.

తప్పులేవబ్బా

హేయ్ బుడుగులూ, ఈ బొమ్మలో ఐదు తప్పులున్నాయి. అవేంటో చిటికెలో చెప్పాలి.

జవాబు:
1. చెట్టుకు బల్బు.
2. నిల్చున్న జంతువు వేసుకున్న చొక్కా పైన తిరగబడిన బొమ్మ
3. ఆకాశంవైపుకు చూపిస్తూ పార్క్ అని రాసున్న బాణం గుర్తు.
4. గడ్డికి మొలిచిన మామిడికాయలు,
5. కింద కూర్చున్న జంతువుకు వెనక్కి తిరిగిన తల.





దారి వెతకండి

నేస్తాలూ... ఇక్కడున్న సీతాకోక చిలుకకు పెద్ద పూవులో నుండి కిందున్న పూల దగ్గరికి వెళ్లడానికి దారి తెలియడంలేదు. కాస్త ఆ దారేదో వెతకొచ్చుకదా.

రంగులు పులిమేద్దాం...

సాయం చేస్తారా?

ఫ్రెండ్స్! ఇక్కడ ముగ్గురబ్బాయిలు, మూడు గాలిపటాలూ ఉన్నాయి. కానీ ఆ గాలిపటాల దారాలన్నీ చిక్కుపడి పోయాయి. ఏది ఎవరిదో కనుక్కోవడం ఆ అబ్బాయిలకు తెలియడంలేదు. కొంచెం మీరూ సాయం చేస్తారా.



కె. నాని, 4వ తరగతి,
జడ్.పి.ఎస్.ఎస్. స్కూల్, ఖమ్మం, బయ్యారం.



నిఖిత్, 6వ తరగతి,
ఇడెన్ స్కూల్, మౌలాలి.



జీనత్, 5వ తరగతి,
ఇడెన్ స్కూల్, మౌలాలి.



మానవుడి మాయాజాలం

కృత్రిమ ద్వీపాలు

కాకర్లమూడి విజయ్

భూమ్మీద నివసించడానికి స్థలం చాలక మానవుడు చంద్రమండలంపైకి వెళ్లాలని ప్రణాళికలు వేస్తున్నాడు. ఇది నిజంగా భూమి మీద స్థలం చాలకో, స్థలం లేకో కాదు గానీ అపూర్వమైన వేగంతో విజృంభిస్తున్న మానవ మేధకు, సాంకేతిక అభివృద్ధికీ, సృజనాత్మకతకూ ఉదాహరణ. అలాగే కృత్రిమ ద్వీప కల్పాలనూ రూపొందిస్తున్నాడు. వేల కోట్ల డాలర్లను నీళ్లలో కుమ్మరించి మరీ వీటిని నిర్మిస్తున్నారు. ఏడు నక్షత్రాల హోటళ్లు, విమానాశ్రయాలు, టెన్నిస్ కోర్టులు... వంటి సర్వ సౌఖ్యాలు అక్కడ అందుబాటులో వుంటాయి. అటువంటి విశేషాలకు అక్షరరూపమే ఈ వారం అట్టమీది కథ.



'బుర్జ్ అల్ అరబ్'లో బ్యాడ్మింటన్ కోర్టు

ఏదో ఒక కొత్త పని చేయకుండా ఉండటం మానవులకు చేతకాని పని. అందుకు ఎన్నో నిదర్శనాలు మన నిత్యజీవితంలో తారసపడుతూనే ఉన్నాయి. అటువంటి వాటిల్లోదే కృత్రిమ ద్వీపాల నిర్మాణం. ద్వీపాలు సహజంగా ఏర్పడే భౌగోళిక రూపాలు. అందుకు కారణాలు అనేకం. సముద్ర లోలోతుల నుండి పైకి తన్నుకు వచ్చిన పర్వత శిఖరాల నుండి అగ్ని పర్వతాల కొసల వరకూ ఎన్నో రీతులుగా ద్వీపాలు ఏర్పడతాయి.

చుట్టూరా నీటితో చుట్టబడిన ఒక భూభాగాన్ని ద్వీపం అంటారు. ఆ మాటకొస్తే మన ఖండాలన్నీ ద్వీపాలే. అయినా, ఖండాలకంటే చిన్నగా ఉండేవే ద్వీపాలని నిర్వచనం. గ్రీన్‌లాండ్ ప్రపంచంలో అతి పెద్ద ద్వీపం, దాని విస్తీర్ణం 21,75,600 చదరపు కిమీ. ఆస్ట్రేలియా కూడా ద్వీపమే కానీ గ్రీన్‌లాండ్ కంటే దాదాపు మూడు రెట్లు పెద్దది! కొన్ని ద్వీప సమూహాలు ఒక దేశంలో భాగమైతే జపాన్, ఫిలిప్పీన్స్ వంటివి ద్వీపాలతో ఏర్పడిన దేశాలు! కొన్ని ద్వీపాలలో అసలు మనుషులే లేరు.

చాలా ద్వీపాలు కొన్ని వందల మిలియన్ల ఏళ్ళ క్రితం ఏర్పడినవే. అయితే ఇంకా కొత్త కొత్త ద్వీపాలు పుడుతూనే ఉన్నాయి. వాటి ఎత్తును బట్టి కొన్ని సముద్రంలో మునిగి కనుమరుగవుతున్నాయి కూడా.

పెరిగిపోతున్న జనాభా, కరువైపోతున్న నివాసయోగ్యమైన భూమి వల్ల 'కబ్జా'లూ పెరిగిపోతున్నాయి. కాలువలు, చెరువులు, చేలు, కొండలు, గుట్టలు, చివరికి స్మశానాలు సైతం కబ్జాలకు చిక్కినవే. కబ్జా చేయడానికి ఇవేవీ లేకపోతే? సరిగ్గా ఇదే పరిస్థితి అరబ్బులకు ఏర్పడింది. అపారమైన చమురు నిలువలు, తద్వారా ఉత్పన్నమైన మరింత అపారమైన సంపద ఉన్నా వారికి సరైన నివాస స్థలం లేదనిపించింది. అందుకోసం సాగించిన అన్వేషణలో - ఇటు చూస్తే కనుచూపు మేర ఎడారి ఇసుక. అటు చూస్తే అనంతంగా సముద్రమూ కనిపించాయి.

ఇంకేముంది? నీటిలో డబ్బు కుమ్మరించి ఏకంగా ద్వీపాలనే పైకి తెస్తున్నారు.

ఇటువంటి ఆధునిక కృత్రిమ ద్వీపాలకు పేరులోనే ఆధునికత్వం ఉంది. ఎందుకంటే ఇవి చాలా పురాతనమైన చరిత్రనే



ద పర్ల్

పామ్ జుమెయిరా



క్రిస్టల్ సిటీ

కలిగి ఉన్నాయి! చరిత్రకు పూర్వమే స్కాట్‌లాండ్, ఐర్లాండ్ లోని క్రాన్నొగ్‌లు, మైక్రోనీషియాలోని నాన్ మండల్, టిటికాకా సరస్సుల్లో ఇప్పటికీ కనిపించే 'తేలే ద్వీపాలు' ఇందుకు నిదర్శనాలు.

అయితే స్థలం అవసరం కోసం కొత్తగా నిర్మించిన ద్వీపాలు ఈనాడు చాలానే ఉన్నాయి. జపాన్‌లో శతాబ్దాల క్రితం నిర్మించిన డెషిమా ద్వీపం యూరోపియన్ వర్తకులను నిలువరించేందుకు తయారైంది. అలాగే న్యూయార్క్ దగ్గర తయారైన ఎల్లిస్ ద్వీపం ప్రారంభంలో చాలా చిన్న ద్వీపం. క్రమ క్రమంగా అది విస్తరించబడింది. వ్యాధులు, ఇతర కారణాల వల్ల వలస వచ్చిన వారిని నగరానికి దూరంగా ఉంచడం కోసం దీనిని 20వ శతాబ్దం ప్రారంభం వరకూ వాడుతూ వచ్చారు.

కానీ ఇటీవలి కాలంలో నిర్మాణం జరుగుతున్న కృత్రిమ ద్వీపాలు పక్కా వ్యాపార దృక్పథంతో జరుగుతున్నవే. 1994 పూర్తిగా కృత్రిమ ద్వీపంపై నిర్మితమైన కన్సాయి విమానాశ్రమం, 2005లో ఛూబూ సెంట్రెయిర్ అంతర్జాతీయ విమానాశ్రయం, 2006లో తయారైన కిటాక్యూషు విమానాశ్రయం వంటివి సదరు విమాన సౌకర్యాలకు అనుగుణంగా రద్దీనగరానికి దూరంగా, సముద్రాలలో వెలసినవే. ఇటువంటి నిర్మాణాల వల్ల నగరంలో మార్పులు చేయడం, ట్రాఫిక్ సమస్యలు వంటివి తప్పించుకోవడమే కాక, స్వేచ్ఛగా, యదేచ్ఛగా నిర్మాణాలు చేసుకునే వీలు ఆకర్షణీయంగా ఉంది.

ప్రస్తుతానికి ఇటువంటి కృత్రిమ ద్వీపాలలో అతి పెద్ద వాటిని స్వంతం చేసుకున్న ఘనత దుబాయ్‌దే. ముందే చెప్పుకున్నట్టు ధనవంతులు నివాసముంటూ అంతర్జాతీయ వాణిజ్య, విహార కేంద్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో రెండు ఫామ్ ఐలాండ్‌లు, ఇంకా ద వరల్డ్, దుబాయ్ ఫ్రంట్ అనే నాలుగు భారీ ద్వీప సమూహాలు శరవేగంతో రూపుదిద్దుకుంటున్నాయి.

ఈ నేపథ్యంలో పంటలు పండటం కల్ల అనుకున్న ఇసుక నేలపైనే అపూర్వ స్థాయిలో పూలు, పండ్లు సాగు చేస్తూ ప్రపంచాన్నే ఆశ్చర్యపరచిన ఇజ్రాయల్‌లో 2013 కల్లా పూర్తయ్యే 4 కృత్రిమ ద్వీపాలు ప్రణాళికలో ఉన్నాయి. టెల్ అవివ్, హెర్జిలియా, నెతన్యా, హైఫా ప్రాంతాలలో తయారయ్యే ఈ ద్వీపాలలో ఒక్కో దాంట్లో 20,000 మంది నివాసముండవచ్చని అంచనా. దాంతోపాటు దాదాపు 10,000 మందికి ఉపాధి కూడా లభిస్తుందని అధికారులు అంటున్నారు.

అదే విధంగా నెదర్లాండ్స్‌లో కూడా 99 శాతం భూమి ఇప్పటికే వినియోగించబడింది. త్వరలో అక్కడ కూడా ఒక కృత్రిమ ద్వీప నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ ద్వీపం 'టులిప్' పుష్పం ఆకృతిలో ఉండబోతుందని అనధికార వార్త!

ఇటువంటి అద్భుతాలను సాకారం

ఇలా నిర్మిస్తారు

సముద్రాల లోపల నిర్మాణం అంటే అంత సులభమైన పనేం కాదన్నది తెలిసిందే. అయినా సరే సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొని, విజయం సాధించడం ఈనాటి సాంకేతికాభివృద్ధికి అలవాటైపోయింది.

కృత్రిమ ద్వీపాల నిర్మాణానికి చాలా రకాల పద్ధతులున్నాయి. ఉదాహరణకు జపాన్‌లోని కవాసాకి ద్వీప నిర్మాణానికి ఈ కింద చెప్పిన పద్ధతిని వాడారు. 'టోక్యో బే'లో సముద్రంలో 32 మీటర్ల లోతులో నిర్మాణం మొదలు పెట్టారు. ఒక మీటరు స్టీలు పైపులను సముద్రం లోపల ఇసుక పైకి దించుతారు. వాటిలో అధిక ఒత్తిడితో ఇసుకను ఇంజెక్ట్ చేస్తారు. దాంతో దృఢమైన ఇసుక స్తంభాలు ఏర్పడాయి. ఆ తరువాత సిమెంటు వంటి పదార్థాన్ని సముద్రం అడుగుకి పంపుతారు. రసాయన చర్యల వల్ల ఆ ప్రాంతమంతా గట్టిగా తయారౌతుంది.

ద్వీపం ఎంత మేరకు విస్తరించాలో నిర్ణయించుకుని, ఆ ప్రహరీలో స్టీలు కచ్చడాల మధ్య ఇసుక, మట్టితో 'పునాది' వంటిది నిర్మిస్తారు. ఆ తరువాత మట్టిని తవ్వి కాంక్రీటుతో నింపుతారు. ఆపై మళ్లీ మట్టి, ఇసుకతో ద్వీపాన్ని నిర్మిస్తారు.

చెప్పడానికి 'ఇంతేనా' అనిపించినా, ఈ తరహా నిర్మాణాలు అటు ఇంజనీర్లకూ ఇటు కార్మికులకూ పెనుసవాలే, కత్తి మీద సామే!

గావించిన సాంకేతిక పరిజ్ఞానానికి జోహార్లు. అయితే ఇలా ప్రకృతిని మన స్వార్థం, సంతోషం కోసం మార్పు చేసుకోవడం ఎంత వరకు సమంజసం అన్నది కొందరి ప్రశ్న. వారి ప్రశ్నలో ఇటువంటి అవాంఛనీయమైన అభివృద్ధి వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్న బాధ కలిగిస్తుంది. కానీ వాస్తవ పరిస్థితులలో ఇటువంటి నిర్మాణాలు ఇబ్బందికరమైనవి కావన్నది కొందరి అభిప్రాయం. నగరీకరణ పేరుతో, పారిశ్రామికీకరణ పేరుతో జరిగే నష్టం కన్నా ఇటువంటి సాంకేతిక అద్భుతాలతో పర్యావరణానికి జరిగేది ఏమంత పెద్ద నష్టం కాదన్నది వారి వాదన.

వాదోపవాదాలను పక్కకు పెడితే కృత్రిమ అవసరాలు కల్పించు కుంటూ వాటిని తీర్చుకొనేందుకు మరింత కృత్రిమ సౌకర్యాలనూ సమకూర్చు కోవడం నేటి 'నేటివిటీ' కాబట్టి కృత్రిమ ద్వీపాలే రానున్న రోజు ల్లో కృత్రిమ ఉప ఖండా లుగానో, ఖండాలు గానో వర్ధిల్లితే కాదనేవారె వరు? చిన్నప్పుడు పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నట్టు, భూగోళం ముప్పాతిక భాగం నీటితో నిండి ఉంది. అంటే ముప్పాతిక భూగోళం మానవులు ఆక్రమించుకోవడానికి అనువుగా ఉన్నట్టే కదా!?

కొన్ని పేరొందిన కృత్రిమ ద్వీపాలు

ద వరల్డ్

ఒక పక్క చాలామంది ఒక్కొక్క ద్వీపాన్నే కట్టుకుంటుంటే మరో పక్క ఏకంగా 300 ద్వీపాల సమూహ నిర్మాణం మంచి జోరు మీద సాగుతోంది. దుబాయ్‌కి దాదాపు 4 కిమీ దూరంలో, ప్రపంచపటం పోలికలో ఉండే విధంగా సాగుతున్న ఈ నిర్మాణం పేరే 'ద వరల్డ్'. దీన్ని నఖీల్ ప్రాపర్టీస్ వారు నిర్మిస్తున్నారు. ఈ కృత్రిమ ద్వీప సమూహంలో ప్రతి ద్వీపమూ లక్షా యాభైవేల చదరపు అడుగుల నుండి నాలుగున్నర లక్షల చ॥ అ॥ మేర విస్తరించి ఉంటుంది. ఒక్కో ద్వీపం మధ్య సగటు దూరం 14 బిలియన్ల డాలర్లు అని అంచనా. ఒక్కో ద్వీపం 15 నుండి 50 మిలియన్ల డాలర్ల వెలతో అమ్మకానికున్నాయి. వాటిలో ఒక ద్వీపమైతే 250 మిలియన్ డాలర్లు.

ఈ ద్వీప సమూహాన్ని ఊహించి, నిర్మాణానికి నాంది పలికింది, షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూం అనే రాజు. ఈయన చేతుల మీదుగా మే 6, 2003న పనుల ప్రారంభం జరిగింది. 2008 జనవరి కల్లా దాదాపు 60% ద్వీపాలు అమ్ముడుపోయాయి. ప్రపంచంలోని ధని కులలో చాలా మంది ఈ ద్వీపాలను స్వంతం చేసుకున్నారు.

ఈ 'ప్రపంచం'లో ఉత్తర అమెరికా 20 ద్వీపాలు ఉండే ప్రాంతంలో 'కోరల్ ఐలాండ్' పేరుతో ఒక రిసార్ట్ అభివృద్ధి జరుగుతోంది. అలాగే 'ఇన్వెస్ట్‌మెంట్ డార్' వారు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను సూచించే 14 ద్వీపాలను కొన్నారు.

ద పామ్ ఐలాండ్

షేక్ మహ్మద్ రాషిద్ అల్ మక్తూం ఆదేశం ప్రకారం దుబాయ్ టూరిజంను అభివృద్ధి పరచడానికి ఎన్నో కృత్రిమ ద్వీపాల నిర్మాణం ప్రారంభించ బడింది. వాటిలో పక్క చెట్లు ఆకారంలో పామ్ ఐలాండ్‌లు రూపొందుతున్నాయి. ఇటు వంటి కృత్రిమ ద్వీపాలు మూడింటిని ప్లాన్ చేశారు. అవి పామ్ జుమెయిరా, పామ్ జుబెల్ అలీ, పామ్ దియెరా. మొదటి రెండు ద్వీపాలు దాదాపు 100 మిలియన్ల ఘనపు మీటర్లు ఇసుక, రాయితో ఉంటాయి. పామ్ దియెరాలో ఒక బిలియన్ ఘనపు మీటర్ల ఇసుక, రాయి ఉంటాయి. ఈ మూడింటిలో దాదాపు 100 విలాసవంతమైన హోటళ్లు, మరింత విలాసవంతమైన ఇళ్లు, విల్లాలు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాల్‌లు, రెస్టారెంట్లు, ఆరోగ్య కేంద్రాలు, క్రీడా స్థలాలూ వంటివి ఎన్నో అధునాతన సౌకర్యాలు ఉంటాయి. ఈ పామ్ ఐలాండ్లు గల్ఫ్‌లో నుండి ఇసుకను తవ్వి, పోయగా ఏర్పడ్డవే.

ఇప్పటికే పామ్ జుమెయిరాలో ప్రజలు నివాసం ఉండటం ప్రారంభించారు.

2002లో ప్రారంభమైన పామ్ జుబెల్ అలీ దాదాపు పూర్తయినట్లే 2020 కల్లా దానిపై 1.7 మిలియన్ల మంది నివాసం ఉండవచ్చని అంచనా.

పామ్ దయేరా బహుశా 2015కి పూర్తి కావచ్చు. ఈ ద్వీపం పామ్ జుమెయిరా



'బుర్జ్ అల్ అరబ్' లో ఏడు నక్షత్రాల హోటల్



పర్యావరణానికి ముప్పు

మానవుడు ,సరదాకో మరెందుకో ఏది చేసినా దాని ప్రభావం ఎంతో కొంత పర్యావరణంపై పడుతుంది. కృత్రిమ ద్వీపాలు అందుకు భిన్నం కాదు. కొన్ని మీటర్ల లోతు, కొన్ని కిలోమీటర్ల విస్తీర్ణం మేర సముద్రంలో ఉండే సహజ జీవులు, వాటి అవాసంతో పాటు ఇటువంటి ద్వీపాలకు కొన్ని మీటర్ల దూరం వరకూ జీవజాలం మనజాలదని పర్యావరణ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం వాస్తవమే అయినా, సదరు ద్వీపాల ద్వారా లభ్యమయ్యే వాణిజ్య, వ్యాపార లాభాల ముందు సముద్ర జీవజాలం పెద్ద విలువైంది కాదనే దృక్పథం పెట్రో డాలర్ల సొంచ్‌దారులకు ఉండటం శోచనీయం.

కంటే 8 రెట్లు, పామ్ జుబెల్ అలీ కంటే 5 రెట్లు అధిక విస్తీర్ణంతో ఉంటుంది. ఏప్రిల్ 2008లో దాదాపు 75% ద్వీపం పూర్తయినట్టు దీన్ని నిర్మిస్తున్న నకీల్ సంస్థ వెల్లడించింది. అంటే అప్పటికి దాదాపు 300 మిలియన్ల ఘనపు మీటర్ల ఇసుక నింపబడిందన్నమాట. ఈ ద్వీపం చాలా భారీది కావడంతో దీనిని అంచెలంచెలుగా రూపొందిస్తున్నారు.

కటార్‌లో కృత్రిమ ద్వీపం

దుబాయ్‌లో లాగే కటార్‌లో కూడా కృత్రిమ ద్వీపాల కల్పన జరుగుతోంది. 21 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తయారౌతున్న ఈ 5 కృత్రిమ ద్వీపాలు ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయి. ఈ కృత్రిమ ద్వీప నగరం పేరు లుసెయిల్. ఇందులో కూడా విలాసవంతమైన అపార్ట్‌మెంట్లు, ఆఫీసులు, గోల్ఫ్ కోర్సులు, బీచ్‌లు వగైరాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే రానున్న రోజుల్లో 2,00,000 మందికి నివాసం కల్పించనున్న ద్వీప సమూహం ప్రాథమికంగా టూరిస్టులను ఆకర్షించడానికే. 2010కే చాలా వరకు రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు, ఆఫీసులే అందుబాటులోకి వస్తాయని అంటున్నా 2020 వరకు ఆ అవకాశం లేదన్నది కొందరి అంచనా.

ద పర్ల్

కటార్‌లో నిర్మిత మయ్యే ఈ 988 ఎకరాల ద్వీపం ముత్యాల సరం ఆకారంలో ఉంటుంది. అందుకే ఆ పేరు. దోహా అంతర్జాతీయ విమానా శ్రయానికి 20 కిమీ దూరాన ఉండే ఈ ద్వీపాల సమూహం వల్ల కటార్‌కి 40 కిమీ మేర ఎక్కువ తీరాన్ని కల్పిస్తుంది. వీటిలో 30,000 మంది నివసించే వీలుగా 7600 గృహ సముదాయాలు, (20 అంతస్తుల భవనాలూ, 3,116 అపార్ట్‌మెంట్లూ, 410 విల్లాలు) 10 థీమ్ జిల్లాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, వగైరాలు ఉంటాయి.

దుర్రత్ అల్ బహ్రెయిన్

బహ్రెయిన్‌లోని ఈ ద్వీపం ఒక నగరం. దీనిలోనే ఎడారి కూడా ఉంటుంది.

బుర్జ్ అల్ అరబ్

1994లో నిర్మాణం ప్రారంభమైన ఈ 7 నక్షత్రాల హోటల్ ఒక కృత్రిమ ద్వీపం పైనే ఉంది. 1053 అడుగుల ఎత్తున్న ఈ పడవ వంటి ఆకృతి నిర్మాణ రంగంలో ఒక అద్భుతమే.

ఫెడరేషన్ ఐలాండ్

బ్లాక్ సీలో సోచీ తీరంలో నిర్మిత మౌతున్న ఫెడరేషన్ ఐలాండ్ రష్యా ఆకారంలో ఉండనుంది. దీనిలో విశేషం ఏమి టంటే వాస్త వంగా రష్యాలో ఉన్నట్టుగానే ఈ ద్వీపంలో కూడా నదుల్ని 'ఏర్పాటు' చేయడం. 2014 శీతాకాల ఒలిపింక్స్ సోచీలో జరగనున్నాయి. ఆ సమయానికి ద్వీపాన్ని పూర్తి చేయాలని సంకల్పించారు.



'బుర్జ్ అల్ అరబ్'



కథా నిలయం
శ్రీకాకుళం

కథ

వీధి దీపం

యర్రాగుల సుధాకరరావు

ఇన్‌స్పెక్టర్ [illegible] చాడు. "సారీ సార్, మున్సిపల్ చైర్మన్ గారి ఇల్లు పేల్చేస్తామని ఒక లేఖ వచ్చింది. దానిపై ప్రతి ఒక్కరిని అనుమానిస్తున్నాం. ఈ కుర్రాడికి జరిగిన నష్టం పూడ్చి మీకు అప్పగిస్తాను. శ్రీను సారీ, నీ పట్ల తప్పుగా ప్రవర్తించాను. మన్నించు! నీవు వీధిదీపాల ముందు చదువుకోకుండా నేను ఏర్పాటుచేస్తాను. నేను లంకంత కొంపలో ఒంటరిగానే ఉన్నాను. నీకు ఒక గది ఇస్తాను. హాయిగా అక్కడే చదువుకో!" చెప్పి సిబ్బందిని అక్కడే వదిలి శ్రీనును వ్యాన్ ఎక్కించుకుని బయల్దేరాడు. వ్యాన్‌లో శ్రీను చలికి సన్నగా వణికిపోసాగాడు.



డిగ్రీ థర్డియర్ చదివే శ్రీను ఆరాత్రి గుడిసెలోంచి పుస్తకాలతో బయటికి వచ్చాడు. తన గుడిసెకు ఆనుకుని ఉన్న వీధి దీపపు స్థంభం వైపు అదోలా చూసి నిట్టూర్చాడు. ఆ స్థంభానికి ఏడేళ్లుగా మున్సిపల్ ట్యూబ్‌లైట్ ఉండేది. మూడేళ్లక్రితం అది మెర్క్యురీల్యాంప్ అయింది. దానికింద చదువుకుని తాను కాలేజీలో ఫస్టుర్యాంకులో ఉన్నాడు. ఇప్పుడు ఆ ల్యాంప్‌కు కాళ్లొచ్చి ఆదే వీధిలో కొత్తగా ఎలక్టయిన మున్సిపల్ చైర్మన్ ఇంటిముందున్న స్థంభానికి వలస పోయింది. తన గుడిసెలో కిరసనాయిలు బుడ్డి ముందు తాను చదువుకోలేడు. ఇలా అని ఆలోచించి చివరికి చైర్మన్ ఇంటిగేటు ముందరున్న స్థంభం వద్దకు వెళ్లాడు. అప్పుడు రాత్రి తొమ్మిదైంది.

సిమెంట్ దిమ్మె నీట్‌గా ఉంది. అక్కడ వెలుగులు విరజిమ్ముతున్న దీపంవైపు తలెత్తి చూసి "నా వాకిట్లో ఇన్నాళ్లు ఉండి నన్ను ప్రతి పబ్లిక్ పరీక్షల్లో ఫస్టుర్యాంకులో నిలబెట్టావు. ఇప్పుడు నీవు లేని నాగుడిసె చీకటిలో కలిసిపోయింది. నిన్ను వెతుక్కుంటూ వచ్చాను. దగ్గరపడుతున్న పరీక్షల్లో నాకు మంచి మార్కులు రావాలని కోరుకుంటున్నాను" అని చెప్పి చదువుకోసాగాడు.

ఆవీధిలో రాత్రయితే తిరుగాడే జనాలు తక్కువే.

అలా అర్ధరాత్రి వరకు చదువుకున్నాడు. తన గుడిసె కంటే ఇక్కడ ఎంతో ప్రశాంతంగా ఉందనిపించింది. కనురెప్పలు బరువెక్కుతుంటే మెల్లగా పుస్తకాలు సర్దుకుని లేవబోతుండగా పోలీస్ పెట్రోలింగ్ వ్యాన్ వచ్చి పక్కనే ఆగింది. అందులోంచి ఇన్‌స్పెక్టర్ కిందకు దిగాడు.

"ఎవడ్రా నువ్వు? కొత్త చైర్మన్ ఇంట్లో దిగాలా వద్దా అని ఆలోచిస్తున్నావా?" కాలర్ పట్టుకుని ఎత్తాడు.

"సార్! నేను ఈ వీధికుర్రాడినే. ఇక్కడ చదువుకుంటున్నాను. నిన్నటి వరకు ఈ స్ట్రీట్‌లైట్ మా గుడిసె ముందుండేది. ఈ రోజు ఈ స్థంభానికి పెట్టేశారు. వీధి దీపం ముందు చదువుకోవటం అలవాటు" వినయంగా చెప్పి తన బుక్కు సర్దుకుని లేచాడు.

ఆ మాటలకు వ్యాన్‌లోని సిబ్బంది ముగ్గురు ఆసక్తిగా, ఆశ్చర్యంగా చూశారు. ఇన్‌స్పెక్టర్ గలగలా నవ్వాడు.

"ఏరా నీకు ఎలా కన్పిస్తున్నాను? ఏవో క్లాసు పుస్తకాలు చేతిలో పట్టుకుని ఇక్కడ మాటేసి ఏమంటే వీధి దీపం ముందు చదువుకుంటున్నానని చెప్తావా? నీవేమైనా అబ్రహం లింకన్‌వా? వీధి దీపాల వద్ద చదివి ఉద్ధరించటానికి" కోపంతో గుడ్లురిమి ఫట్‌మని కొట్టి షర్టు చించేసి దాంతో మెడను తాడులా చుట్టేసి సిబ్బందికి అందించాడు. వారు వ్యాన్ లోపలికి లాగేసి జేబులు వెతికారు. ఆ వెంటనే వ్యాన్ కదిలింది.

వ్యాన్‌లో శ్రీను కాళ్లావేళ్లా పడ్డాడు. "అయ్యా నేను నిజంగానే వీధిదీపాల వద్ద చదువుకునేటోణ్ణి, నన్ను నమ్మండి. నేను తప్పుడు మనిషిని కాను. కావాలంటే నా గురించి ఎవరినైనా అడగండి"

"నీ గురించి నీవే చిలకలా చెబుతావురా, ఠాణాలో నీకు స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇస్తే ఏదీ దాచవు. ఆ మధ్య కొత్తగా ఎన్నికైన చైర్మన్‌ను చంపుతానని హెచ్చరిక వచ్చింది. అది ఎప్పుడు ఎక్కడ రాశారో చెప్పెయ్. నిన్ను ఏమీ చెయ్యం. నీతోపాటు ఎంతమందితో నీముఠా పని చేస్తుంది చెప్పు. చాకులాంటి కుర్రాడివి. హత్యలు చేయటానికి ఏఏ పథకాలు వేశావు. నిన్ను ఎవరు ఈ పనిచేయమన్నారో చెప్పు" ఇన్‌స్పెక్టర్ గురిగా చూస్తూ అడిగాడు.

శ్రీను ఆమాటలకు నిలువెల్లా వణికిపోయాడు.

అంతలోనే ఇన్‌స్పెక్టర్ వ్యాన్ ఆపించి చీకటిలోకి వెళ్లాడు. అప్పుడు సిబ్బంది చెప్పకనే చెప్పారు. "రేయ్ కుర్రాడా, ఇన్‌స్పెక్టర్ యూరినల్‌కు వెళ్లాడు. చాలా తలతిక్క మనిషి. ఆ మధ్య లాకప్‌డెత్ చేసి మీదకు తెచ్చుకుని కొన్నాళ్లు సస్పెండు అయ్యాడు. ఈ వారమే జాయిన్ అయ్యాడు. బాగా ముడుపులు చెల్లించి తిరిగి విధుల్లో జాయిన్ అయ్యాడు. ఇప్పటికీ అతడికి ఆ టెన్షన్ పోలేదు. వీధిదీపాల దగ్గర చదువుకుంటున్నాను అంటే ఎవడ్రా నమ్ముతాడు"

ఇన్‌స్పెక్టర్ వచ్చి "ఏమంటాడు వీడు? మన దారికి రాకుంటే వీడిని ఈ రాత్రి ఏమి చేయాలో నేను చూసుకుంటాను" కటువుగా పలికి తన సీటులో కూర్చున్నాడు. తిరిగి వ్యాన్ కదిలింది. అప్పుడు శ్రీనుకు కాలేజీ ప్రిన్సిపాల్ ఇల్లు అల్లంత దూరంలో కనిపించింది. ఏదో ఆశ, తనను రుజువు చేసుకోటానికి అవకాశం కన్పించింది.

"సార్ అదిగో మా ప్రిన్సిపల్ ఇల్లు. ఒక్కసారి ఆపండి. మీరు నాతో వస్తే

రుజువు చేస్తాను" బ్రతిమాలాడు.

ఇన్‌స్పెక్టర్ గుర్రుగా చూసి "ఏరా కిందకు దిగాక పారి పోవాలని చూశావో కాల్చిపారేస్తాను" రివాల్వర్ తీసి గురిపెట్టి ఆ ఇంటిముందు వ్యాన్ ఆపించి నడిపించాడు.

గేటుకు కాలేజీ ప్రిన్సిపల్ అని నేమ్ బోర్డుంది. ఇన్‌స్పెక్టర్ చదివి గేటు తెరిచి లోపలికి వెడుతున్న శ్రీను వెనకనే నడిచాడు. కాలింగ్‌బెల్ నొక్కాడు. రెండు నిమిషాలు ఎలాంటి రెస్పాన్స్ లేదు.

ఇన్‌స్పెక్టర్ అసహనంగా చూస్తూ "నువ్వెవడవో అతడు తెలియదని చెప్పాలి. నిన్ను ఇక్కడే పాతరేస్తాను" కటువుగా పలికి తనే కాలింగ్ బెల్ నొక్కాడు.

బయట లైట్ వెలిగింది. ఆ వెంటనే తలుపులు తెరుచుకున్నాయి. ప్రిన్సిపల్ ఆవులిస్తూనే వచ్చి ఎదురుగా దోషిగా నిలబడి ఉన్న శ్రీనును చూసి "ఏమయిందిరా శ్రీనూ, ఈ అర్థరాత్రివేళ పోలీసులతో వచ్చావేంటి నువ్వు. తప్పు పనులు చేయవే" గాబరా పడ్డారు.

ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అయోమయంగా చూశారు.

"ఈ కుర్రాడు ఎవరుసార్ మీ విద్యార్థేనా?"

"యస్, నా స్టూడెంటే, ఇతనికే కాలేజీకి ఫస్టు వచ్చింది. గుడిసె ముందున్న వీధి దీపంవద్ద చదువుకుని ర్యాంకు మార్కులు తెచ్చుకుంటున్నాడు. ఆణిముత్యంలాంటి వాడు. ఏమిచేశాడని తీసుకుని వచ్చారు?"

అంతవరకు భరిస్తున్న శ్రీను ఒక్కసారి భోరున ఏడ్చాడు. "సార్ నా గుడిసె ముందు లైట్ తీసి చైర్మన్ ఇంటి ముందు స్థంభానికి వేశారు. అక్కడ చదువుకుంటే నన్ను కొట్టారు. అందుకు బాధలేదు. నా పుస్తకాలు చించేశారు. ఈ వారంలో నాకు పరీక్షలు. ఎలా సార్?"

ఒక్కసారి అక్కడ అందరి కళ్లు శ్రీనుపై పడ్డాయి. ఇన్‌స్పెక్టర్ మనస్సు ఎందుకో కలుక్కుమంది. సిబ్బంది ముఖంలో రంగులు మారిపోయాయి. ప్రిన్సిపల్ చివుక్కుమన్న మనస్సుతో శ్రీను భుజం తట్టి "భయపడకురా. నీ వెంట నేను ఠాణాకు వచ్చి బెయిల్ ఇస్తాను. అవసరం అనుకుంటే డైరెక్టుగా పోలీస్ సూపరిండెంట్ వద్దకు వెళ్లి నీకు న్యాయం చేస్తాను. రేపు స్టూడెంట్స్‌తో బంద్‌కు పిలుపు ఇస్తాను" చెప్పి తన గుండెలకేసి అదుముకోసాగాడు.

ఇన్‌స్పెక్టర్ గట్టిగా తల విదిలించాడు. "సారీ సార్, మున్సిపల్ చైర్మన్ గారి ఇల్లు పేల్చేస్తామని ఒక లేఖ వచ్చింది. దానిపై ప్రతి ఒక్కరిని అనుమానిస్తున్నాం. ఈ కుర్రాడికి జరిగిన నష్టం పూడ్చి మీకు అప్పగిస్తాను. శ్రీను సారీ, నీ పట్ల తప్పుగా ప్రవర్తించాను. మన్నించు! నీవు వీధిదీపాల ముందు చదువుకోకుండా నేను ఏర్పాటుచేస్తాను. నేను లంకంత కొంపలో ఒంటరిగానే ఉన్నాను. నీకు ఒక గది ఇస్తాను. హాయిగా అక్కడే చదువుకో!" చెప్పి సిబ్బందిని అక్కడే వదిలి శ్రీనును వ్యాన్ ఎక్కించుకుని బయల్దేరాడు. వ్యాన్‌లో శ్రీను చలికి సన్నగా వణికిపోసాగాడు. ఇన్‌స్పెక్టర్ అతడి మెడలో పశువుకు కట్టినట్లున్న షర్టుచూసి విలవిలలాడిపోయాడు.

ఇన్‌స్పెక్టర్ ఇంటిముందు వ్యాన్ ఆగింది.

"రా, శ్రీను ఇదే నా ఇల్లు. ఫ్యామిలీ వేరే చోట ఉంటోంది పిల్లల చదువుల కోసం" అని లోపలకి తీసుకుని వెళ్లాడు.

వేడిపాలు రెండు గ్లాసుల్లో పోసి ఒకటి శ్రీనుకు ఇచ్చి తాగమన్నాడు. ఆ తరువాత ఒక గదిలో పడుకోమని చెప్పి ఫ్యాన్ వేశాడు. ఉదయాన్నే శ్రీనును లేపి వ్యాన్ ఎక్కించుకుని అతడి గుడిసెకు తీసుకుని వెళ్లాడు. అప్పటికే అతడి ముసలితల్లి కొడుకును వెతుకుతూ గుడ్లనిండా నీళ్లు నింపుకుంది. పోలీసులతో వచ్చిన కొడుకును చూసి గతుక్కుమంది. ఆమెకు సర్దిచెప్పి శ్రీను స్నానం చేసి వచ్చే వరకు ఆ గుడిశెలో నులకమంచం మీద కూర్చుని ఉన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఇద్దరూ కలిసి ఒక రెడీమేడ్ దుస్తులు అమ్మే దుకాణానికి వెళ్లారు. అక్కడ ఆరు జతలు దుస్తులు కొన్నాడు. అలాగే బుక్‌షాపులో బుక్కు కొనిచ్చి శ్రీను ప్రతిరాత్రి నేనున్నా లేకపోయినా ఈ తాళం చెవితో నా ఇంట్లో నీకు కేటాయించిన గది తెరుచుకుని చదువుకో. నాకోసం ఎదురు చూడనక్కర్లేదు. నీ చదువే నీకు ముఖ్యం" చెప్పి తిరిగి శ్రీను ఇంటిముందు వదిలేసి వెళ్లిపోయాడు.

❂❂❂

శ్రీను డిగ్రీ ఫస్టుక్లాసులో పాసవడమే కాదు. కాలేజీకి ఫస్టులో నిలిచాడు. ఎక్కడైనా చిన్న ఉద్యోగంలోకి వెళ్లిపోదామనుకున్నాడు. ఇన్‌స్పెక్టర్ పి.జి. చేయమని చెప్పాడు. అందుకు తాను సహకరిస్తానన్నాడు. అలా, ఎమ్.ఎస్.సి. చేశాడు. ఆ వెంటనే అతడికి ఉత్తరాదిలో ఒక ప్లాంటులో ఉద్యోగం వచ్చింది. అక్కడికి వెళ్లి జాయిన్ అయిపోయాడు. ఇన్‌స్పెక్టర్ మరో ఊరు బదిలీమీద వెళ్లిపోయాడు.

ఇన్‌స్పెక్టర్ గతంలో చేసిన లాకప్‌డెత్ కేసు అతడి పీకకు చుట్టుకుంది. కోర్టులో చాలాకాలం ఈదులాడాడు. చివరికి అందులో దోషిగా నిరూపణయ్యింది. పెద్దపేరున్న లాయర్‌కు పెద్దమొత్తం నాలుగేళ్లపాటు దఫదఫాలుగా ఇచ్చాడు. కానీ , ఆనాడు లాకప్ డెత్‌లో కొన ఊపిరి తో ఉన్న హతుడు వాంగ్మూలం వలన నాలుగేళ్ల జైలుశిక్షతో బాటు సర్వీసు నుంచి తొలగింపు జరిగింది. అప్పటికి అతడి కుమారుడికి ఐసెట్ లో సీటు వచ్చింది. ఇన్‌స్పెక్టర్ వారి చదువుల కోసం ఏమీ దాచిపెట్టనందున అర్థాంతరంగా చదువు ఆపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ రోజు తాను జైలు పాలై తన భార్యాపిల్లలను రోడ్డుమీద నిలబెట్టానని కుమిలిపోయాడు. తాను విధి నిర్వహణలో అతిగా స్పందించి మీదకు తెచ్చుకున్నానని జైలు గోడల మధ్య విలవిలలాడాడు.

కొడుకు విజిటర్స్ అవర్స్‌లో వచ్చి కలుసుకుని "నాన్నా మీతో పనిచేసిన మరో ఇన్‌స్పెక్టర్ నాకు ఒక ప్రైవేట్ ఉద్యోగం చూశారు. నేను అందులో చేరతాను. అప్పుడు అమ్మను, చెల్లిని పోషించే శక్తి నాకు వస్తుంది. మీ గురించి హైకోర్టులో కేసు వేయాలనుకుంటున్నాం. అందుకు అమ్మ నగలు, ఊళ్లో మనిల్లు అమ్మేద్దామనుకుంటున్నాం" అన్నాడు.

మాజీ ఇన్‌స్పెక్టర్ విని గట్టిగా కళ్లు మూసుకున్నాడు. నాలుగు కన్నీటిబొట్లు చెంపల మీదుగా జారాయి.

"నిన్ను పెద్ద చదువులు చదివించాలనుకున్నాను. అలాగే చెల్లికి కూడా పెద్దింటి సంబంధం చేయాలనుకున్నాను.ఏది ఏమయినా నేను బయటికి రావాలి. నా గురించి మీరు చేయాలనుకున్నది చేయండి. నీవు జాగ్రత్తగా వుండు. ఎలాంటి చెడు సావాసాలు చేయకు. ఇక నీవే ఇంటికి పెద్ద దిక్కు" చెప్పి కన్నీళ్లు తుడుచుకుని పంపేశాడు.

మాజీ ఇన్‌స్పెక్టర్ గోడకు చేరగిలబడి నేలమీద కూర్చుని ఆలోచించాడు. తాను చేసిన లాకప్‌డెత్ గురించి.... ఆరోజు రాత్రి ఒక ఫోన్ కాల్ వచ్చింది. అందులో ఎవరో అపరిచితుడు చెప్పాడు "ఒకతీవ్రవాది ఫలానా హోటల్ రూమ్ నెంబర్‌లో ఉన్నాడు. వాడు చాలా ప్రమాదకారి. అదుపులోకి తీసుకోండి విషయం తెలుస్తుంది".

అంతే తన సిబ్బందితో వెళ్లి హోటల్లో నిద్రపోతున్న తీవ్రవాదిని పట్టుకున్నాడు. అతడివద్ద ఎప్పుడూ వినని పేర్లతో టాబ్లెట్లు, సిరప్‌లు బ్యాగ్‌లో ఉన్నాయి. వాటి గురించి ఫోన్‌లో తెలిసిన డాక్టర్ని అడిగితే అవి ఒకరకంగా విషపూరితమైనవని ఆ డాక్టర్ తేల్చి చెప్పడంతో తీవ్రవాదిని చావ చితకతన్నాడు. తప్పని పరిస్థితిలో హాస్పిటల్లో ఎడ్మిట్ చేశాడు. అతడు తీవ్రవాది కాదు, ఒక మందుల కంపెనీలో పని చేసే వ్యక్తి. ఆమందులు కూడా కొత్తగా తయారైనవని తేలింది. కొనవూపిరితో వున్న అతడు మెజిస్ట్రేట్‌కు ఇన్‌స్పెక్టర్ మీద వాంగ్మూలం ఇచ్చాడు.

చెప్పుడు మాటలు విని తీవ్రవాది అనుకుని వాడిచావుకు కారణమైనందున వాడి ఉసురు తనను, తన కుటుంబాన్ని పతనం అంచున నిలిపిందనుకుని కన్నీరు కార్చాడు.

అలా రెండు నెలలు గడిచాయి. తనకోసం ఎవరూ రానందున మాజీ ఇన్‌స్పెక్టర్ ఒకింత గాబరాపడ్డాడు. "ఏమయ్యింది. ఎందుకు తన కుంటుంబంలో ఎవరూ రావడంలేదు" అని జైలర్ ద్వారా కబురంపాడు.

తన భార్య ఉద్యోగం చేస్తోంది. కొడుకు ఎమ్ బిఏ చదువుకుంటున్నాడు. రెండు నెలలుగా రాకపోవడానికి కారణం హైకోర్టులో కేసు వేశారు. ఆ బిజీబిజీలో ఉన్నారని మాజీఇన్‌స్పెక్టర్‌కు తెలిసింది. తాను బయటపడనున్నందుకు అతడి మనస్సు కుదుటపడింది.

అక్కడికి వారంలో శ్రీను చూడ్డానికి వచ్చాడు.

"సార్ ఉత్తరాదిలో నేను పనిచేస్తున్న కెమికల్ ప్లాంటు ఇక్కడ మన రాజధానిలో బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఎమ్ డిని నేనే. ఈ మధ్య ఇక్కడకి వచ్చాను. అబ్బాయి చదువు మానుకుని ఉద్యోగం చేస్తానంటే నేనే కాదని ఫీజుకట్టి చదువుకోమన్నాను. అప్పటికే లాయర్ ద్వారా మీకేసు హైకోర్టులో వేశారు మీ భార్యాపిల్లలు. మీరు దిగులు పడొద్దు. నేను ఇక్కడ ఉంటాను కనుక, నావంతు నేను చేయగల సాయం చేస్తాను. నన్నింతవాడిని చేసిన మీకు నేను ఏమిచేసినా తక్కువే అవుతుంది" ధైర్యం చెప్పి వెళ్లిపోయాడు.

ఈరోజు రాత్రి ప్రిన్సిపల్ తనకు శ్రీను గురించి చెప్పక పోతే తాను వాడిని ఆరోజు నరకం చూపేవాడు. ఆ దెబ్బలకు వాడు చచ్చేవాడు.తాను ఎందరి ఉసురుపోసుకున్నా ఈ ఒక్కడిని ఆదుకున్నందుకు ఆ మొక్క పెద్దదై ఈనాడు నాకు నా కుటుంబానికి నీడనిస్తోంది అని ఎంతో ఆనందించాడు.

❂



డా॥ జె.పి. వైద్య

హిందీ సినీ రంగంలో స్టైళ్ళకూ... సృజనాత్మకతను అందించిన 'అద్యు'లకూ కొదవ లేదు. అశోక్ కుమార్ సిగరెట్టు వెలిగించే స్టైల్స్, దిలీప్ కుమార్ 'సబ్ డ్యూడ్ నటనా పద్ధతి, రాజ్‌కపూర్ భారతీయ చార్లీ చాప్లిన్ స్టాంప్ అంటించుకున్నా- చెయ్యెత్తి జై కొట్టే మ్యానరిజమ్స్, కాకా రాజేష్ ఖన్నా కళ్ళు చికిలించే తొలినాటి స్టైల్స్, దేవానంద్ నిరంతరంగా తలవూపే అలవాట్లూ, ఈ తరం రజనీకాంత్ చిత్ర విచిత్రపు స్టైల్స్... భారతీయ సినీ ప్రపంచంలో విపరీతమైన స్టైల్స్ మీదే పుంఖాను పుంఖాలుగా రాయొచ్చు.

అలనాటి 'జ్యూబిలీ కుమార్' రాజేంద్రకుమార్!

టప్పర్ అనే విద్వాంసుడు అప్పుడెప్పుడో చెప్పాడు.
'గ్రహాలు ఆత్మలను పాలించవు.
మానవ జీవితాలను నిర్దేశించలేవు.
అతి స్వల్ప విషయాలు, అతి సాధారణ విషయాలే
వ్యక్తిగత రూప కల్పనలో ఒక 'మీటర్'గా పని చేస్తాయనీ!
ఒక మహాకవి గారేమో ఏకంగా 'నిజమైన వ్యక్తిత్వం భజనలో లేదు. సృజనలోనే వుంది' అని సెలవిచ్చారు.

1960- హిందీ సినీ రంగపు 'స్వర్ణయుగం' అని చెప్పుకుంటారు. అది అటు 1950 నుండి 1970 దాకా పాకింది. ఆ తర్వాత ప్రపంచ సినిమాతో పాటు భారతీయ సినిమాలోనూ విశృంఖలత్వం మెల్లమెల్లగా పాదార్పణం చేసింది. ఆ తర్వాతి హిందీ / తెలుగు సినీ స్వరూపం అప్పటి తరాల వాళ్ళకే వెగటు పుట్టేలా చేసింది. ఆ తరం వాళ్ళకు ఈ రోజుల్లో వచ్చే సినిమాలూ.. అందులోని అతిగా సాగే డ్రెస్సులూ, డ్యాన్సులూ, అతిరేకపు ధోరణులు చాలా వరకు నచ్చవు. అదే గొడవ ఈ తరం వాళ్ళతోనూ ఉంది. ఈ తరం వాళ్ళకు ఆ తరం ఫిల్ములు కానీ చిత్రీకరణ కానీ - అస్సలు మింగుడు పడదు.

మధ్యలో ఉన్న తరమే కాస్త అటూ ఇటూ ఊగిసలాడుతూ, అంతో ఇంతో చిరునవ్వులు చిందించగల్గుతున్నది.

ఆ మాట కొస్తే ఈ రోజుల్లోని కంప్యూటర్ తాలూకు గ్రాఫిక్స్ కానీ, అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానం గానీ సాధించిన ప్రగతి ఇంతింతా కాదు. నిజంగా అది ఒక అద్భుతమైన 'ఆడియో విజ్యువల్ ట్రీట్'. కాని సమాజంతో పాటు సినిమాల్లోనూ 'మానవ విలువలు' లోపించాయి.... హుందాతనం మట్టి కొట్టుకు పోయింది. 'క్యారెక్టర్' నశించింది. అక్కడక్కడ మినహాయింపులుండొచ్చు.

ఈ రోజుల్లో ఒకటో అరో చిత్రం బాక్సాఫీసును బద్దలు కొట్టే వరకు ఆ 'సినిమా'కు సంబంధించిన వాళ్ళు ఆకాశంలో తారాజువ్వల్లా వెలిగిపోవడం... తర్వాతి చిత్రం చతికిల పడ్డానే అందరూ 'కౌన్ కిస్కా'లా అంతర్ధానమవ్వటం ఆ రోజుల్లోనూ ఉంది.

కాని 'మానవ విలువలు'? అవి ఆ రోజుల్లోనే పదిలంగా ఉండేవి!

ఏయన్నార్... ఎంటిఆర్... ల సినిమాలంటే జనాల్లో వల్ల మాలిన పిచ్చి క్రేజ్ ఉండేది. అభిమానులు, అభిమాన సంఘాలూ ఉండేవి! 'మా వాడు గ్రేట్'.... అంటే 'మా వాడు గ్రేటెస్ట్' అనే గొడవలూ ఉండొచ్చు. కాని హీరోలు జనాల మధ్య బాహాబాహీ చేసింది ఎన్నడనీ? వాళ్ళ చోట వాళ్ళు, ఎన్ని అంతర్గత సినీ రాజకీయాలు కుతకుతలాడినా, హుందాగా, మహా డిగ్నిటీగా ఉండేవాళ్ళు. సినీ పత్రికల్లోనూ అంతో ఇంతో హుందాతనం ఉండేది. ఫిల్మ్‌ఫేర్ లాంటి 'టైమ్స్ ఆఫ్ ఇండియా' వారి సినీ పత్రిక ఆనాడు సినీరసికుల పాలిట 'సినీమాగీత'! ఒక వైపు ఐ.ఎస్. జోహార్ ఇంగ్లీషులో ప్రశ్నలకు మొట్టికాయల్లాంటి జవాబు లిచ్చేవాడు. బానాజీ చిత్ర సమీక్షల్లో 'వెరీ గుడ్' ఏం ఖర్మ 'గుడ్' అని 'స్టార్ మార్క్స్' ఇవ్వడానికే భీష్మించుకునే వాడు. ప్రతి సినిమాకు పెదవి విరచినట్టే 'ఏడ్చినట్టుంది'..... 'హుఁ కాస్త తక్కువేడిచిందిలే' అనేలా 'స్టార్స్' రాల్చేవాడు.

సినీ రంగంలోని అతిరథులూ గౌరవంగా 'సమీక్ష'లను స్వీకరించేవారు.

డా॥ బాబూరావు గారు ఆ రోజుల్లో 'హోమియోపతి' తీపి చిన్న గోలీలతో పాటు 'ఫిల్మిండియా'లో సమాజాన్ని సినిమావాళ్ళనూ ఈ నాటి ధోనీ బ్యాట్‌తో ఉతికేవారు. ఫిల్మిండియా తర్వాత మదర్ ఇండియా లా అవతరించింది. కేవలం బాబూరావు గారి 'ప్రశ్నలు-జవాబు'లతో నిండి ఉండే 'మదర్ ఇండియా' అలనాటి సినీ రసికుల బాపతు 'జాక్‌పాట్'. దాని విషయం తెలియని ఈ తరం కష్టపడి ఒక్క పేజీ అయినా సంపాదించుకొని చదువుకుంటే దాని 'తడాఖా' అర్థమయిపోతుంది.

'స్టార్ అండ్ స్టైల్'లో 'దేవి' పేరుతో దేవయాని చౌబళ్ కాలమ్స్ రాసేది. ఆవిడ 'రాత'లకు ఒళ్ళు మండి అలనాడు 'హీమ్యాన్' ధర్మేంద్ర తరిమి తరిమి మరీ కొట్టి వచ్చాడని అందరూ లో గొంతుకతో చెప్పుకునే వాళ్ళు. గట్టిగా మాట్లాడితే ధర్మేంద్ర '007 గాళ్ళు' అశరీరవాణితో వింటారేమో అన్న భయం. సరే, తెలుగులో 'సినిమా రంగం' సినిమాల డిక్షనరీ లాంటి పని చేసి పెట్టింది. ఇవన్నీ టూకీగా అలనాటి జమానా!

ఆ రోజుల్లో హిందీ సినీ రంగంలో కాకలు తీరిన నాయకులూ, మహానాయకులు ఎందరో!

నీలికళ్ళ అందగాడు- దిగ్రేటెస్ట్ షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా-రాజ్‌కపూర్, బాలివుడ్ కంతటికీ అప్పటి 'ట్రాజెడీ కింగ్' దిలీప్‌కుమార్, బాలీవుడ్‌లో నటన పేర్న ఒకే ఒక ఫిలింఫేర్ అవార్డ్ చేజిక్కించుకున్నా - స్టైలిష్ చికనా హీరో 'ఎవర్‌గ్రీన్ స్టార్' స్టాంప్ అంటించుకున్న 'దేవానంద్'.... వాళ్లు హిందీ సినీ రంగాన్ని వూపిన, ఏలిన త్రిమూర్తులు! రాజాధిరాజులు!

వారి ధాటికి తట్టుకొని తన ప్రత్యేకతను చాటి చెప్పుకున్న వారిలో అగ్రగణ్యుడు వరుసగా జ్యూబిలీ సినిమాలందించిన 'రాజేంద్రకుమార్'!

ఆయనను సరదాగా 'జ్యూబిలీ కుమార్' అని పిలుచుకునే వాళ్ళు. సినీ దునియాలో ముద్దు పేర్లు- కథాకమామీషు ఇంతింత కాదు. రాజేష్ ఖన్నాను 'కాకా' అని పిలుచుకున్నా 'ది ఫినామినక్' అని పత్రికల వాళ్ళు ముఖ్యంగా 'స్టార్ అండ్ స్టైల్' దేవి అంటించిన బిరుదు. అయితే, ఆ బిరుదు ఆయన స్వయం కృతాపరాధం వల్లో ఏమో మరి తొందరగానే జారుకున్నది. ఎంత స్పీడుగా 'స్టార్ డమ్' పొంది వెలిగాడో అంతే వేగంగా కనుమరుగై పోయాడు రాజేష్ ఖన్నా! అవునూ లేదూ అనడానికి 'గురూ కుర్తా' ఆయన స్టైల్‌గా మిలిగిపోయింది.

హిందీ సినీ రంగంలో స్టైళ్ళకూ... సృజనాత్మకతను అందించిన 'ఆద్యు'లకూ కొదవ లేదు. అశోక్ కుమార్ సిగరెట్టు వెలిగించే స్టైల్స్, దిలీప్ కుమార్ 'సబ్ డ్యూడ్ నటనా పద్ధతి, రాజ్‌కపూర్ భారతీయ చార్లీ చాప్లిన్ స్టాంప్ అంటించుకున్నా- చెయ్యెత్తి జై కొట్టే మ్యానరిజమ్స్, కాకా రాజేష్ ఖన్నా కళ్ళు చికిలించే తొలినాటి స్టైల్స్, దేవానంద్ నిరంతరంగా తలవూపే అలవాట్లూ, ఈ తరం రజనీకాంత్ చిత్ర విచిత్రపు స్టైల్స్... భారతీయ సినీ ప్రపంచంలో విపరీతమైన స్టైల్స్ మీదే పుంఖాను పుంఖాలుగా రాయొచ్చు.

రాజేంద్రకుమార్ జన్మస్థలం బ్రిటిషిండియా 'పశ్చిమ పంజాబ్' ప్రాంతంలోని సియాల్ కోట్, ప్రస్తుత పాకిస్తాన్‌లో వుంది. 1950 ప్రాంతంలో 'జోగన్'తో సినీ దునియాలో ప్రవేశించాడు రాజేంద్ర కుమార్. అందులో వేసిన వాళ్ళు అలనాటి దిగ్గజాలు దిలీప్‌కుమార్-నర్గిస్. గమ్మత్తేమిటంటే ఏడు సంవత్సరాల తర్వాత ఆ నర్గిస్‌కు కొడుకు వేషం వేసి మెప్పించాడు. ప్రపంచం నిండా విపరీతమైన ఆదరణ పొందిన ఆ కళాఖండం మెహబూబ్ ఖాన్ గారి 'మదర్ ఇండియా'. అందులో మరో అబ్బాయిగా వేసిన సునీల్ దత్ తర్వాత నర్గిస్‌ను పెళ్ళి చేసుకున్నాడు. 'మదర్ ఇండియా'లో నర్గిస్ భర్తగా వేసింది 'రాజ్‌కుమార్'.

1960 దశకంలో రాజేంద్రకుమార్‌ను 'మిడాస్ టచ్' ఉన్న రాజుగా ఆదరించారు హిందీ సినీ ప్రపంచం వాళ్ళు.

గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చేరేంత అబ్బుర పరచేలా ఆయన సినిమాలు సిల్వర్ జ్యూబిలీలు, గోల్డెన్ జ్యూబిలీ పండుగలు జరుపుకోవడం ఆ రోజుల్లో ప్రతి సినిమా వీరుడి మాట! ప్రతి సినిమా పత్రిక పేజీ గీత! 'రాజేంద్రకుమార్ ఉంటే చాలు... కాసుల గలగలలే బాబోయ్!" అంటూ నిర్మాతలు ఆయన వెంట పడేవారు.

చాలా మంది సమీక్షకులు ఆయనది 'మూస మార్క్ నటన' అని మిన్నకుండి పోయేవారు. కాని 'ఫటాఫట్' ధోనీ సిక్సర్‌లా ఆయన సినిమా మళ్ళీ 'సిల్వర్ జ్యూబిలీ' అయిపోయేది.

ససురాల్, ధూల్ కా ఫూల్ (59), మేరే మెహెబూబ్ (63), సంగమ్ (64), అర్జూ(65), సూరజ్ (66), గవాcర్ (70) అన్నీ బ్లాక్ బస్టర్సే!

1970 వచ్చే సరికల్లా అమావాస్య మబ్బులు ముసిరాయి. రాజేంద్రకుమార్ సినిమాలు ఫ్లాప్ కాసాగాయి. 'సిల్వర్ లైనింగ్ ఇన్ ది క్లౌడ్' అన్నట్టు 'నూతన్'తో నటించిన 'సాజన్ బినా సుహాగన్' (78)లో మళ్ళీ 'మిడాస్

'అర్జూ'లో రాజేంద్రకుమార్

టచ్'ను సంతరించుకున్నది. సావధానంగా, మెల్లగా ఆయన 'క్యారెక్టర్ రోల్స్'లోకి దిగిపోయాడు.

1981లో తన కొడుకు 'కుమార్ గౌరవ్' కోసం 'లవ్ స్టోరీ' చిత్రాన్ని నిర్మించాడు. నటించాడు. దర్శకత్వ పగ్గాలూ పట్టాడు. అది కాస్తా సూపర్ డూపర్ హిట్ అయింది. కాని, ఆ తర్వాత 'అబ్బాయి' ఎదుగుదల స్తంభించింది.

ఫూల్(1993) సుగంధాలు ఎవరికీ సోకలేదు. 1998లో 'అర్త్' ఎప్పుడొచ్చిందో ఎవరికీ తెలీలేదు కూడా!

ఓడలు బండ్లైతాయి... కోటలు గుడిసెలైతాయి అంటారు. కాని, రాజేంద్రకుమార్ ఆర్థికంగా జాగ్రత్తగా మసలుకున్న మనిషి. వ్యవహార దక్షుడు.

1994లో రుడ్‌యార్డ్ కిప్లింగ్ అనుసరణగా వచ్చిన 'జంగిల్ బుక్' సహనిర్మాతగా అంతో ఇంతో నిలదొక్కుకున్న రాజేంద్రకుమార్ 'సక్సెస్ స్టోరీ' నిజ జీవితంలోనూ 'సిల్వర్ జ్యూబిలీ' గానే నిలిచిపోయింది.

70వ పుట్టిన రోజు వేడుకల తర్వాత కేవలం తొమ్మిది రోజుల తర్వాత 29 జూలై 1999 నాడు 'క్యాన్సర్' కబళహస్తాలకు బలి అయిపోయాడు అలనాటి సూపర్ డూపర్ 'సిల్వర్ జ్యూబిలీ కుమార్'.

1969లో పద్మశ్రీ- అనరరీ మెజిస్ట్రేట్ -పీస్ హానర్స్ -కానూన్ (హిందీ), మెహెందీ రంగ్ లాగ్యో (గుజరాతీ) ల కోసం జాతీయంగా గౌరవం... అదీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంతటి వారిచే శాస్త్రీ, జాతీయ అవార్డ్స్ లాంటివి చాలా మంది అభిమానులకు తెలియక పోవచ్చు.

మనకు తెల్సిందల్లా-

తెరిప్యారీ ప్యారీ సూరత్ కో (ససురాల్) ... బహారో ఫూల్ బర్సావో (సూరజ్), ఏ మేరా ప్రేమ పత్ర పఢకర్ (సంగమ్) లాంటి ఎవర్ గ్రీన్ గీతాలను వెండివ తెర మీద పాడి, నటించి, మెప్పించిన 'రాజేంద్రకుమార్' మన మధ్య లేడన్నదే! 'అరేcc ! ఆగు తమ్మీcc! హమ్ రాహీల 'ముఝ్ కో అప్నే గలే లగాలో' మరచి పోయినవ్... మన జమున సేన్మ గదా...' అని జ్ఞాపకం తెచ్చుకునే ఫిల్మీ దీవానాలు ఉన్నన్ని రోజులు 'ఓల్డ్ ఈజ్ గోల్డే'! అనుమానం లేదింక!

❄

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.
ఫోన్ : 08732223622





వీరి వీరి గుమ్మడి పండు
జవాబు

వీరి వీరి
గుమ్మడి
పండు
వీరి పేరు
గోపిక

పెట్రోలు పుట్టుక కథాకమామీషు

ఎస్. వెంకట్రావు

చమురు లేకపోతే మన జీవనం అస్తవ్యస్థమవుతుంది. నిజానికి ఆధునిక మానవ జీవనం చమురుమీదనే ఆధారపడి నడుస్తోంది. ఇప్పుడు ప్రపంచం చమురు ఉత్పత్తి చేసే దేశాలు, వినియోగించే దేశాలుగా విడిపోయింది. కారణం? అన్ని దేశాల్లో చమురు దొరకదు కనుక. ఒకవేళ దొరికినా అన్ని దేశాల్లో ఆ దేశావసరాలకు సరిపడా లేదు కనుక. మధ్య ఆసియా, రష్యా, వెనుజులా వంటి దేశాలను చమురు వనరులు సంపన్నవంతం చేశాయి. పెట్రోలు భారీగా దిగుమతి చేసుకునే భారత్ వంటి దేశాలకు దీనివల్ల కష్టాలూ ఎదురవుతున్నాయి. మన దేశంలో, అందునా మన రాష్ట్రంలోని కృష్ణా - గోదావరి బేసిన్‌లో చమురు, సహజవాయువు నిక్షేపాలు అపారంగా ఉన్నాయన్న వార్తలు మనం చదువుతూ ఉంటాం! మరి ఈ చమురు భూమిలోకి ఎక్కడి నుండి వచ్చిందో తెలుసుకుందామా!

చమురు అని పత్రికలవారు పేర్కొంటున్న దాని అసలుపేరు పెట్రోలియం. ఈ పెట్రోలియం నుండే పెట్రోలు, డీజిల్, కిరసనాయిలు, గ్రీజు తారు వగైరా మనం వాడుకునే అనేక పదార్థాలు తయారౌతున్నాయి. ఇంత ఉపయోగకరమైన పెట్రోలియం, కోట్లాది సంవత్సరాల క్రితం ఈ భూమి మీద కనిపించి అంతరించిపోయిన జీవరాసులు మనకు మిగిల్చిన సంపద.

కోట్లాది సంవత్సరాల క్రితం మనభూమి మీద అనేక ప్రాంతాలు నీళ్ళలో మునిగి వుండేవి. మహా సముద్రాలుగా వున్న జలాలలో రకరకాల జీవరాసులు...మొక్కలు, జంతువులు నివసించాయి. ఆ జీవరాసులు చనిపోయాక వాటి కళేబరాలు నీటి అడుగుకిపోయి అక్కడ మట్టిలో చేరాయి. కాలక్రమంలో వాటిని మట్టి, చిన్న రాళ్లూ కప్పేశాయి. ఈ కళేబరాలమీద కొన్ని రసాయనిక పదార్థాలు, కొన్ని రకాల బ్యాక్టీరియా క్రిములు పనిచేయటం ప్రారంభించాయి. ఇవి కళేబరాల్లోని క్రొవ్వు, తైలాలను కాలక్రమంలో మార్పుచేసి పెట్రోలియం, సహజవాయువుగా మార్చాయి.

అయితే పెట్రోలియం ఏర్పడ్డానికి చాలా కాలం - లక్షలాది సంవత్సరాలు పట్టింది. మొదట్లో ఈ పెట్రోలియం చిన్న చిన్న బిందువులుగా రాళ్ళ మధ్య ఉండేది. మరి రాళ్ళు ఎలా ఏర్పడ్డాయి? సముద్రం అడుగున పడిన జీవుల కళేబరాల మట్టి, చిన్న రాళ్ళు కాలక్రమంలో కప్పాయని చెప్పుకున్నాంకదా! నీటి పీడనానికైతేనేం, ఇంకా దీర్ఘకాలంలో పోగుపడిన మట్టి, రాళ్ళు ఒత్తిడికైతేనేం క్రిందనున్న ఈ ఒండ్రుమట్టి, బురద గట్టిపడి రాతి పొరలుగా మారింది. వీటినే ఇసుకరాయి అని, సున్నపురాయి అని అంటారు. ఈ రాళ్ళ మధ్య చిన్ని చిన్ని రంధ్రాలు ఉంటాయి. కాలం గడిచే కొద్దీ పెట్రోలియం బిందువులన్నీ కలిసి రాళ్ళ మధ్య పొరలుగా ఏర్పడ్డాయి. ఎలా అంటే ఒక స్పాంజ్ తీసుకొని నీటిలో ముంచి బయటకు తీయండి, స్పాంజ్ బయటకు మామూలుగానే ఉన్నా అందులో నీరు మాత్రం నిలిచి వుంటుంది. ఈ రాళ్ళ మధ్య కూడా పెట్రోలియం, సహజవాయువు అలాగే నిలిచిఉండిపోయింది.

కోట్లాది సంవత్సరాలుగా భూగోళం మీద భూఖండాలు కదులుతూ, జరుగుతూ వచ్చాయి. అలా కదులుతూ, జరుగుతున్నప్పుడు కొన్ని చోట్ల నీటిలో మునిగివున్న భూభాగం నీటి బయటకీ, నీటి బయటవున్న భూభాగం నీళ్ళలోనికి పోయాయి. అంటే ఒకప్పుడు సముద్రం వున్న చోట భూఖండం, భూఖండం వున్న చోట సముద్రం ఏర్పడ్డాయన్నమాట. ఖండాల స్వరూపమే మారిపోయింది. ఇలా సముద్రం నుండి భూఖండం బయటకొచ్చినప్పుడు దానితోపాటే పెట్రోలియం, సహజవాయు నిక్షేపాలు కూడా బయటకొచ్చాయి.



ఇప్పుడు చెప్పండి, కృష్ణా-గోదావరి బేసిన్‌లో చమురు పడిందంటే అర్థమేమిటో? అంటే ఆ ప్రాంతం ఒకప్పుడు సముద్రగర్భంలో ఉందన్నమాట. కృష్ణాగోదావరి బేసిన్ మాత్రమే కాదు ఇప్పుడు ఎడారులుగావున్న అనేక ప్రాంతాలు ఒకప్పుడు మహాసముద్రాల అడుగుభాగంగా ఉండేవి. అందుకే అరబ్బు దేశాలలోనూ, ఉత్తర ఆఫ్రికాలోనూ ఎడారుల్లో అంత్యంత విలువైన చమురునిక్షేపాలు బయటపడ్డాయి.

చమురు బావుల నుండి చమురు నేల మీదనేకాదు సముద్రం అడుగుభాగం నుండి కూడా తీస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిందికదా! సముద్ర గర్భంలో చమురు ఎక్కడవుందో కనుక్కుని అక్కడ నీళ్ళమీద రిగ్గులు ఏర్పాటు చేసి సముద్రగర్భంలో బావులు త్రవ్వుతున్నారు. అక్కడినుండి చమురు, సహజవాయువు వెలికి తీస్తున్నారు. బొంబాయిలో ఇలాంటి చమురు బావులున్నాయి. ❋



హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031

మూడీగా వుంటోంది

నేను పదవ తరగతి చదువుతున్నాను. 9వ తరగతి చివరి వరకూ చాలా ఉత్సాహంగా ఉండేవాడిని. చదువుతో పాటు రకరకాల పోటీలలో చురుగ్గా పాల్గొనేవాడిని. 9వ తరగతి చివరిలో నాలో ఉత్సాహం తగ్గింది. చదువులో కూడా వెనుకంజ వేస్తున్నాను. దేనిమీద ఆసక్తి కలగడం లేదు. కష్టపడి ఏకాగ్రతతో చదువుదామని మనసులో ఉన్నా అది ఆచరణలో రావడం లేదు. నాకు 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశ. అంతేకాకుండా నాలో చురుకుదనం లోపించి మూడీగా తయారయ్యాను. దయచేసి నాకు సలహా ఇవ్వండి.

అశ్విని, అచ్చంపేట.

9వ తగరతి వరకు ఉన్న ఉత్సాహం ఎప్పటికీ తగ్గదు. నీలోనే ఉంటుంది. వాటి మీద సరిగ్గా దృష్టి పెట్టకపోవడం వల్ల నీకు బాధ కలిగించే సంఘటన జరిగినా, స్కూలు మారినా, నీకు ఇష్టమైన వ్యక్తులు దూరమైనా మనస్సుకి చురుకుదనం లోపించి మూడీగా తయారవుతుంది. ఏ సమస్య ఉన్నా పరిష్కారానికి ప్రయత్నించు. సమర్థవం తమైన అభ్యసనానికి అవధానం చాలా ముఖ్యం. మీ ఏకాగ్రత చాలా చక్కగా నిలపటానికి ఇంద్రియాలు చక్కగా సమర్థవంతంగా పని చేయాలి.

❖ అనవసరమైన వాటిని విడిచి పెట్టి అవసరమైన వాటిపై దృష్టిని, అవధానాన్ని కేంద్రీకరింప చేయటం అలవాటు చేసుకోండి.

❖ ఒక విషయాన్ని అర్థం చేసుకోవటానికి, నిశితంగా గమనించటానికి మానసికంగా సంసిద్ధంగా వుండాలి.

❖ అదే పనిగా టీవీ చూసినా కంప్యూటర్ గేమ్ ఆడినా ఎటెన్షన్ పే చేయలేరు.

❖ సరిగ్గా తిండి తినటం, వేళకు నిద్ర పోవటం, వ్యాయామం, చేయటం అలవర్చుకోండి.

❖ పటిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోండి.

ప్రణాళిక ప్రకారం చదవండి.

సులువుగా అయిపోయే హోంవర్కుతో మొదలు పెట్టండి.

వీటిని సరిగ్గా పాటిస్తే చక్కని ఏకాగ్రత మీ సొంతం.

అమ్మ సరిగ్గా మాట్లాడదెందుకు?

నేను పి.జి. చేస్తున్నాను. మా అమ్మ నాతో సరిగ్గా మాట్లాడదు. మా స్నేహితులు వచ్చినా చిరాకు పడుతుంది. నాకు చాలా బాధగా ఉంటుంది. సరిగ్గా చదవలేకపోతున్నాను. సలహా ఇవ్వగలరు.

కుమారి, చిలకలూరిపేట.

అమ్మ నిన్ను అభిమానించడం లేదనే భావన మనసును ఎంతో చిత్రవదకు గురి చేస్తుంది. కాని మీ అమ్మగారు మీ ఒక్కరితోనే అలా ఉంటున్నారా! ఇంట్లో అందరితో అలానే ఉంటున్నారో తెలియజేయలేదు. ఆడపిల్ల హద్దులు దాటుతుందనే భయంతో కూడా తల్లిదండ్రులు అలా ఉండడానికి కారణం కావచ్చు. నీ ఒక్కరితోనే ఇలా ఉంటే నీ ప్రవర్తనలో ఉన్న లోపాలను పరిశీలించి సరిదిద్దుకో. నీవు మీ అమ్మగారితో స్నేహంగా ఉండేందుకు ప్రయత్నించు. ఇంట్లో అందరితో అలా ప్రవర్తిస్తుంటే మీ అమ్మ గారిలో సమస్య ఏదైనా ఉండి వుండవచ్చు. మీ అమ్మగారు చేసే పనులలో సాయం చేయండి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలు చదవండి. మీ కుటుంబ సభ్యులందరూ కలసి కౌన్సిలింగ్ సైకాలజిస్టుని కలవండి.

పిచ్చి ఆలోచనలొస్తున్నాయ్

నేను 8వ తరగతి చదువుతున్నాను. నాకు 13 సంవత్సరాలు. పోయిన సంవత్సరం క్లాస్‌లో ఫస్ట్ వచ్చేవాడిని. కాని ఈ సంవత్సరం జ్ఞాపక శక్తి తగ్గింది. నేను హాస్టల్‌లో వుండి చదువుతున్నాను. కాని ఏమి చదవాలన్నా ఇంటిమతి పడుతుంది. అందువల్ల చదవలేక పోతున్నాను. ఎప్పుడూ పిచ్చి ఆలోచనలు వస్తాయి. దయచేసి సమస్యకు పరిష్కారం చెప్పగలరు?

భీమేష్, పాకాల్ రాంపూర్.

నీవు బాగా చదువుతావని హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారు. నీవు 7వ తరగతి వరకు బాగా చదివానంటున్నావు. ఇప్పుడు కూడా నీవు చదవగలవు. నీకు సెలవులప్పుడు ఎక్కువ సమయం ఇంటి దగ్గరే గడుపు. భవిష్యత్తులో గొప్పవాడివి కావటం కోసం హాస్టల్లో ఉండి చదువుకుంటున్నావు. కాబట్టి నీవు నేర్చుకోదలచిన విషయంపై ఆసక్తిని పెంచుకుంటే జ్ఞాపకశక్తి తనంతట తానుగా అభివృద్ధి చెందుతుంది. అమితాసక్తి చూపిన అంశాలన్నీ మీకు బాగా గుర్తుండి పోతాయి. నిజానికి మనం మర్చి పోయే అంశం ఏమీ ఉండదు. మన మెదడులో అనేక లక్షల పదాలకు సరిపడా చోటు ఉంది. అది హద్దులు లేనిది. మీకు అవసరం లేని విషయాలను గుర్తుకు పెట్టకోకపోవడం గురించి ఆతృత పడనక్కరలేదు. కాని అత్యవసర విషయంలో ఉపయోగపడే విషయాలలో జ్ఞాపక శక్తిని పెంచుకోవాలి. చదవటం, చూడటంలోనే గుర్తుండి పోయేలా మైండ్‌కు అలవాటు చేయండి. మీరు ఒక సారి చదివిన విషయం వారానికి, 15 రోజులకు, 21 రోజులకు ఒక్క సారి చదివే అలవాటు చేసుకోండి. తద్వారా మీ జ్ఞాపకశక్తి మెరుగు పడుతుంది.



రైతుల కరదీపిక

మనం రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సాంఘిక న్యాయ సాధన మన ఆశయాలుగా ఏర్పర్చుకున్నాం. అవి పొందడానికిగాను మన చట్ట సభలు అనేక చట్టాలు చేశాయి. బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన న్యాయ వ్యవస్థ వల్ల కొన్ని అనివార్య పద్ధతుల వల్ల ఆలస్యం (తీర్పుల్లో) తప్పడం లేదు. దేశంలో లక్షల కేసులు పెండింగ్‌లో వుంటున్నాయి. వి.ఆర్.ఓ రూల్స్ ఇ.సి. చట్టం మెజిస్టీరియల్ అధికారులు, దళితుల చట్టాల అంశాలతో రూల్స్, జీఓలు తీర్పులతో తెలుగులో ఈ పుస్తకం సామాన్యులకు అర్థం అయ్యేలా రాశారు. ఈ రోజు రాష్ట్రంలో వామపక్షాలు పేద ప్రజల కోసం భూ పోరాటాలు చేస్తున్నాయి. నివాస స్థలాల కోసం, సాగునేల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నాయి. ఎ.పి. అసైన్డ్ భూముల స్థలాల కోసం సాగునేల కోసం, పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నాయి. ఎ.పి. అసైన్డ్ భూముల రూల్స్- 1977 (పేజీ-192)ను మరింత విపులంగా రాస్తే బాగుండేది. 62 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ... ఇంకా... బ్రిటీష్ వాడి చట్టాల అమలుకే ఆరాటపడుతున్నాం.

అసైన్డ్ భూమిలో ఉన్న వారికి / వారి ఏజెంట్ కి ఎ.పి. రెవిన్యూ రికవరీ చట్టం 1864 సెక్షన్ కింద తెలిపిన విధంగా నోటీస్‌ని ఎంఆర్ఓ కలెక్టర్ నోటీస్ పంపి వారిని భూమి నుండి తొలగి పొమ్మని ఆర్డర్ వేస్తారు (పేజీ 189). గ్రామాల్లో... జిల్లాల్లో...మండలాల్లో.. ఏది అసైన్డ్ భూమి ఏది? ఏది కాదు...? అని విషయం అధికార్లకే తెలియని (దు)స్థితిలో మనం వున్నాం.

ఎ.పి. లేండ్ ఎన్ క్రోచ్‌మెంట్ ఏక్ట్ (1905) పేజీ 52, భూ సేకరణకై నష్ట పరిహారం చెల్లింపు రూల్స్ (పేజీ 47) కంపెనీలకు భూ సేకరణ రూల్స్ 1963- ఎ(పేజీ 41) గురించి బాగా రాశారు. ఈనాడు గ్రేటర్ సిటీలు, రింగ్ రోడ్‌లు, షాపింగ్ మాల్స్... బహుళజాతి కంపెనీలకు, మన పంట భూముల ధారాదత్తం చేయడం, కంటితుడుపు నష్ట పరిహారాలు, ఐ.టి. సంస్థలకు వేలాది ఎకరాలు, తక్కువ ధరకే లీజ్‌లు, మొదలైన భూమి రెవిన్యూ చట్టాలు, గ్రామీణ వ్యవసాయ పేద రైతాంగం అవగాహనకు చక్కటి కరదీపిక ఈ గ్రంథం. కానీ గ్రామీణులకు అందుబాటు రేట్లలో మరింత విపులంగా తీర్పులతో సహా ప్రచురిస్తే బాగుంటుంది.

"భూమి, రెవిన్యూ చట్టాలు"
రచయితలు: వడ్లమాని వేంకటరమణ,
వడ్లమాని వేంకట నాగేశ్ శర్మ,
పేజీలు: 192/-,
వెల: 140రూ,
ప్రతులకు:
శ్యామల పబ్లికేషన్స్, టి.టి.డి. మండపం వీధి
కాకినాడ- 533001, ఫోన్: 0884-2375208

తంగిరాల

సామ్రాజ్యవాద దోపిడిపై 'దాడి' చెయ్యాల్సిందే

ఊటబాయి, వలస బతుకులు, మా వూరి బాగోతం, మాయిముంత లాంటి చక్కటి కథా సంకలనాలు తెలుగు పాఠకులకు అందించిన పెద్దింటి అశోక్ కుమార్ కలం మరోసారి సామ్రాజ్య వాద దోపిడీపై 'నవల'గా "దాడి" చేసింది. విజన్ 2020 అనే పాలక ప్రతి పక్షాలు.. ఇరవై రూపాయలకు లీటర్ పెప్సి, చల్లటి బీరు, మినరల్ వాటర్, పల్లెల్లో సైతం విక్రయిస్తుంటే పాలధర 22 రూపాయలకు చేరింది. కేజీ బియ్యం ధర 25/- చేరింది. సామాన్యుడెట్లా బతకాలి?

వస్తువు, శిల్పం, తెలంగాణ యాస, చక్కటి మట్టి పరిమళం, గ్రామంలోని వ్యవసాయక రైతాంగ స్థితిగతులు అర్థం అయ్యేటట్లుగా ఆలోచించేటట్లుగా అక్షరీకరించిన అశోక్ కుమార్ అభినందనీయులు. ఈ నవలకు ఆటా 2004 ద్వితీయ పురస్కార బహుమతి వచ్చింది. ఆంధ్రభూమిలో డైలీ సీరియల్‌గా వచ్చింది. మేఘాలలోంచి నీళ్లను తెచ్చే ఒక మేధావిని కన్న ఊరు నీళ్ళు లేక మేఘాలవైపు దీనంగా చూస్తుంది. చివరకు నీరులేక ఆగ్రామం ఖాళీ అవుతుంది. దీన్ని తెలుగు వెలుగు డాట్ కాం. ఇంటర్‌నెట్ వీక్లీలో చూస్తాడు రవి కిరణ్. "నీలి మేఘమా... నీకు జాలి లేదు సుమా" అనే శీర్షికతో ప్రచురణ చూస్తాడు. దాని ఎడిటర్ శివశంకర్. రచయిత ప్రకాశ్.... కథనంలోని పాత్రలు, పోశయ్య ఎంకన్న, భూమయ్య మొదలగు ఉష్ణ మేఘాలైతే అమోనియం నైట్రేట్ యూరియాతో శీతల మేఘాలైతే సిల్వర్ అయోడైడ్‌తో మథనం చెయ్యాలి. రెండింటినీ ఏక కాలంలో గుర్తించి ఒకే సారి సీడింగ్ చేస్తే అనూహ్యరీతిలో వర్షపాతాన్ని నమోదు చెయ్యవచ్చు. ఏ మాత్రం పొరపాటు జరిగినా అసలుకే మోసం. మొదట రెండింటినీ ఏక కాలంలో గుర్తించి ఒకేసారి సీడింగ్ చేయగల నిపుణుడు రవికిరణ్- ఆ ప్రతిభతోనే ఇజ్రాయిల్‌లో సక్సెస్ అయ్యాడు. అబూదబీతో ఎట్మాస్ఫిమన్ ఇన్ నేషనల్ కార్పొరేట్‌లో ఉద్యోగం చేసే రవికిరణ్ నెట్‌లో తన సొంత ఊరు.... "నీళ్ళు దొరక ఖాళీ అయింది" అనే కథనం చూచి తన భార్య ఐశ్వర్యతో "రేపు ఇండియా వెళ్తున్నాను. చేసే పని లక్షల డబ్బుతో కూడిందయితే అది లక్షల జనం బతుకుతో ముడి పడింది" (పేజీ 170) అంటూ దేశం కోసం ఒక శాస్త్రవేత్త కదలడంతో నవల ముగుస్తుంది. కథ, కథనం వాస్తవంలోంచి కథలోకి... కథలోంచి... వాస్తవంలోకి పాఠకుణ్ణి పరుగెత్తించారు పెద్దింటి అశోక్ కుమార్ .

"మదుగులన్ని అడుగంటి పోయినవి. బావులు చావుకు దగ్గరైనవి! వాగులు... వంకలు ఎండి పోయినవి. చాకలిపొయ్యిలు కూలి పోయినవి. పెద్దబోరు పొద్దంత నడుస్తుందో పల్లె సీమ దొరలవి.. మరి పేద రైతుల బావులెందుకెండెనా పల్లెలోనా.... పల్లె కన్నీరు పెడుతోంది" అనే పాటలో ప్రశ్నిస్తాడు ప్రజాకవి గోలేటి వెంకన్న. ఆపాట మనకు దృశ్యంగా ఈ నవలల్లో కనిపిస్తుంది. సత్యజిత్‌రే, గౌతమ్‌ఘోష్, గోవిందనిహ్లానీ లాంటి వారు తీసిన ఓ సినిమా చూసినట్లు అనిపిస్తుంది. తెలంగాణా బిడ్డలకు తమ జీవనాన్ని పోల్చుకొని సరి చూసుకొని పాలకులపై 'దాడి'కి సన్నద్ధులను చేస్తుంది.

దాడి (నవల)
రచన: పెద్దింటి అశోక్ కుమార్,
పేజీలు: 170, వెల: 100/-,
ప్రతులకు అన్ని ప్రముఖ పుస్తకశాలలు.

తంగిరాల చక్రవర్తి





బొమ్మలే!

గుసగుసలాడుకుంటున్న మహిళలు, దీర్ఘాలోచనలో మునిగితేలుతున్న నగ్నరూపం, నిస్సహాయ స్థితిలో దైన్యంగా చూస్తున్న కుర్రవాడు, అప్పడే భూ ప్రపంచంలోకి అడుగెట్టిన బుజ్జిగాడు, నిద్రిస్తున్న వ్యక్తి, సునిశితంగా పరిశీలిస్తూ ఆలోచిస్తున్న మహిళ.... అంతా బొమ్మలేనంటే నమ్ముతారా? అస్సలు నమ్మరు. అయితే వారిని నిజంగా మనుషులే అనుకునేంత సహజంగా సృజించింది మాత్రం రాన్ మ్యూ్యాక్ అనే కళాకారుడు. ఈయన ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌లో పుట్టినా ప్రస్తుత నివాసం మాత్రం లండన్‌లో. మొదట ఈయన బాలలకు సంబంధించిన కొన్ని టీవీ కార్యక్రమాల కోసం పని చేశారు. తర్వాత కొన్ని ఫాంటసీ చిత్రాలకు స్పెషల్ ఎఫెక్టులు అందించారు. వున్నట్టుండి ఆయన మనసు శిల్పాలవైపు మళ్లింది. అప్పటి నుంచి ఇదిగో ఇలాంటి బొమ్మలను సృజించసాగారు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ్కడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్ **కలంస్నేహం,** బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: నాగిళ్ళ జెక్కా
చదువు: 9వ తరగతి
వయస్సు: 14సం॥
స్కూలు: రిషి టాలెంట్ స్కూల్
లక్ష్యం: పైలెట్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, టీవీ చూడడం
చిరునామా: నాగిళ్ళ జెక్కా సన్నాఫ్: యాదయ్య, ఆమనగల్లు, ఉదయ్ నగర్ కాలనీ, మహబూబ్‌నగర్.

పేరు: ఎ. రాధ
చదువు: 6వ తరగతి
వయస్సు: 8 సం॥
స్కూలు: ప్రతిభా విద్యానికేతన్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పాటలు పాడడం, పుస్తకాలు చదవడం
చిరునామా: ఎ. రాధ, డాటరాఫ్: తిరుపతయ్య, ఆమన్‌గల్, బిసీ కాలనీ, మహబూబ్‌నగర్.

పేరు: మీర్జా ఇమ్రాన్ బేగ్
చదువు: 9వ తరగతి
వయస్సు: 15సం॥
స్కూలు: జడ్‌పి.హెచ్.ఎస్.
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, చెస్ ఆడడం
చిరునామా: మీర్జా ఇమ్రాన్ బేగ్, సన్నాఫ్: అలిబేగ్, కల్వకుర్తి, గాంధీనగర్, మహబూబ్‌నగర్.

పేరు: పూజా జైస్వాల్
చదువు: యు.కె.జి
వయస్సు: 5సం॥
స్కూలు: స్కాలర్స్ మోడల్ స్కూల్
లక్ష్యం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, టీవీ చూడడం, డ్యాన్స్ చేయడం, పాటలు పాడడం
చిరునామా: పూజా, డాటరాఫ్: ఉమ అరవింద్, ఆర్‌టిసి కాలనీ, రామంతపూర్.

పేరు: పరసురాములు
చదువు: 5వ తరగతి
వయస్సు: 10 సం॥
స్కూలు: శ్రీ వాణి విద్యాలయం, యు.పి.ఎస్., నంగునూర్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: చదవడం, టీవీ చూడడం,
చిరునామా: పరసురాములు సన్నాఫ్: కనకయ్య, ఘనపూర్, నంగునూర్, మెదక్.

పేరు: సిహెచ్. సునీల్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15సం॥
స్కూలు: జిల్లా పరిషత్ హై స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, టీవీ చూడడం, వార్తా పత్రికలు చదవడం
చిరునామా: సిహెచ్. సునీల్, సన్నాఫ్: రాను సుబ్బయ్య, గూడూరు, నెల్లూరు.